Volume VI - Issue I
January 2023

UESI

# విద్యార్థి వెలుగు

తెలంగాణ



## ఎదగాలి ...

**సంపాదకీయం**

# శ్రద్ధవహించాలి

"పొట్టితనం, పెద్ద కళ్ళు, కలసిపోయిన కనుబొమ్మలు, పొడవాటి ముక్కు, తక్కువ జుట్టు, వంకర కాళ్ళు" అని పురాతన రచనలలో అతని గురించి పేర్కొనబడింది. అయినప్పటికీ, అతను అత్యంత విజయవంతమైన క్రైస్తవ మిషనరీ, పాస్టర్‌గా ప్రసిద్ధిచెందాడు. దేవుడు తనను చేయమని పిలిచిన దానిని చేయకుండా ఉండడానికి అతను తన స్వరూపాన్ని చూసి కృంగిపోక, తన ఆకారాన్ని మించి దేవునిలో ఏంతో ఎత్తుకు ఎదిగాడు. ఆయనే అపొస్తలుడైన పౌలు. (2 కొరింథీ 10:10).

నేటి సమాజంలో, రూపురేఖలకు ప్రాధాన్యమివ్వడం, అందంగా కనిపించడానికి ఎంతో తహతహ లాడిపోవడం చూస్తాం. ఇటువంటి ఆలోచనలతో నిండిపోయి మనలను ఇతరులతో పోల్చుకోవడం పరిపాటి. కొన్ని సార్లు ఈ పోకడ మన కాన్ఫిడెన్స్‌ను కూడా దెబ్బతీయవచ్చు.

క్రీస్తులో ఎదగాలంటే, మనం మారడానికి సిద్ధంగా ఉండాలి. ఒక పిల్లవాడు శారీరకంగా ఎదుగుతూ మారుతున్నట్లే, మనం కూడా ఆధ్యాత్మికంగా ఎదగాలి మరియు మారాలి. దీని అర్థం మనం మన పాత పాపపు మార్గాలను విడిచిపెట్టి, క్రీస్తు మార్గాలలో నడవడానికి సిద్ధంగా ఉండాలి (ఎఫెసీ 4:22–24). ఇది చాలా కష్టమైన ప్రక్రియ, కానీ మనం క్రీస్తులో ఎదగాలంటే ఇది చాలా అవసరం.

డచ్ వేదాంతవేత్త బ్రకెల్, "ఆధ్యాత్మిక ఎదుగుదల" అనే పుస్తకంలో "విశ్వాసులు తాము కోరుకున్నంతగా ఎదగకపోవడానికి గల కారణాలను" అన్వేషించి ఐదు కారణాలను చెప్పాడు: 1) ప్రతిదానికి దేవుని కృపే అని భావించడం 2) మారుమనస్సును సందేహించడం 3) తమ ఆత్మీయ పురోగతిని చూసి నిరుత్సాహపడడం 4) లోకం తమలోకి ప్రవేశించడం 5) సోమరితనం కలిగియుండడం. చాలా మంది క్రైస్తవులు ఒక మహా వృక్షం లాగా దేవునిలో ఎంతో ఎత్తుకు ఎదగాలని కోరుకుంటారు కానీ పై లక్షణాలు కలిగియుండడం వలన ఎదగలేకపోతున్నారు. అందువల్లే, ఆత్మీయ మరుగుజ్జులాగా, ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా ఉన్నారు. ఎదుగుదల లేకపోవడం మనలను ప్రభువైన యేసును గూర్చిన జ్ఞానంలో అసమర్థులుగా మరియు ఫలించలేనివారిగా చేస్తుంది. అంతేకాకుండా, దేవుని మనలను పిలచిన పిలుపు నుండి తప్పిపోయేటట్లు చేసే ప్రమాదముంది (1 పేతు 1:8–10).

దేవునిలో ఎదగడమనేది జీవితాంతం జరిగే ప్రక్రియ. ఆయనలో ఎదగడమంటే, విశ్వాసంలో ఎదగడం, పవిత్రతలో ఎదగడం, దేవుని గురించిన జ్ఞానంలో ఎదగడం, దేవుని పట్ల మరియు ఇతరుల పట్ల మనకున్న ప్రేమలో వృద్ధి చెందడం. అందుకే దేవునిలో ఎదగడం గురించి అత్యంత శ్రద్ధ కలిగియుండడం ముఖ్యం.

మనం మరో కొత్త సంవత్సరంలోకి అడుగిడుతున్న తరుణంలో కెరీర్, వృతిపరంగా, వ్యక్తిగతంగా, కుటుంబంగా, సహవాసంగా, పరిచర్య పరంగా వృద్ధిచెందాలంటే దేవునిలో ఎదగడం చాలా ముఖ్యం. అపొస్తలుడైన పౌలు, "నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలినడుచుకొనుడి" (1 కొరింథీ 11:1) అని చెప్పగలిగేంతగా ఎదిగాడంటే, తను దేవునిలో ఎదగడానికి శ్రద్ధవహించడమే. మనం కూడా ఆవిధంగా ఎదగడానికి జీవించేలా, ఆత్మీయ సౌందర్యాన్ని కలిగేలా దేవుడు మనకు సామర్థ్యాన్ని ఇస్తాడు. కాబట్టి, మనం క్రీస్తు లక్షణాలను కలిగి ఉండేందుకు మరియు ఆయన వాక్యం ప్రకారం జీవించడానికి శ్రద్ధవహించాలి.

మరి మనం దినదినం దేవునిలో ఎదుగుతున్నామా? లేక ఇంకా క్రీస్తులో పసిబిడ్డల్లాగే ఉన్నామా? అని మనలను మనం ప్రశ్నించుకుని ఆయన మాటకు అనుగుణంగా ప్రతిరోజూ జీవించాలి. ఆవిధంగా చేస్తే ఆయన వాగ్దానం చేసిన సమృద్ధిగల జీవాన్ని అనుభవిస్తూ దినదినం దేవునిలో ఎదగగలం!

– **కె. జాన్ భూషణం**, మేనేజింగ్ ఎడిటర్

# విద్యార్థి వెలుగు

UESI తెలంగాణ

Volume VII - Issue I, Jan 2023

A publication of the UESI-TS Publication Trust


## విషయ సూచిక


| | |
|---|---|
| ఎరుగు-ఎదుగు శ్రమలలో సైతం... | 4 |
| రఫ్ నోట్‌బుక్ | 12 |
| Grow Up | 14 |
| బర్తోలోమేయస్ జీగెన్బాల్గ్ | 16 |
| క్రీస్తును ఎరుగుదాం, లోతుగా ఎదుగుదాం | |
| బహుగా ఫలించుదాం | 20 |



**EDITORIAL BOARD**

Editor and Publisher:

Mr. Dasari Rajesh, Hyderabad

Managing Editor:

Mr. K. John Bhushanam, Hyderabad

Litt.Dept.Secretary: Mr.T.Nani Babu, Hyderabad

**Members:**

Mrs. P. Ruth Vinay, Rangareddy

Mr. S. Simon, Hyderabad

Mrs. P. Raja Kumari, Hyderabad


### UESI-TS Account Details

Name - UESI-TS
Bank - State Bank of India
A/C No - **35233350086**
Branch - Bowrampet
IFSC code - SBIN0020437
Kindly inform the office after depositing amount
Ph. 7386598974

### VV & LITERATURE Account Details

Name - UESI PUBLICATION TRUST
Bank - Canara Bank
A/C No - **0624101037187**
Branch - East Maredpally, Secunderabad
IFSC code - CNRB0000624
Kindly inform the office after depositing amount
Ph. 9491595765

**Note:This account is only for VV & Literature purchases**

**Themes for**
**Feb'23 - Be An Athlete**
**Mar'23 - Lead Like Jesus**

**Note: Please send your write-ups on or before 15th of every month to editorvv2018@gmail.com**

## పాఠకుల స్పందన ...

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు మనవి. ప్రతినెల వివిలో వచ్చే ఆర్టికల్స్ మీద మీ సూచనలను, నేర్చుకున్న విషయాలు **పాఠకుల స్పందన ...** కు editorvv2018@gmail.com లేక 9491595765 (వాట్సాప్) ద్వారా పంపించగలరు



It is not the number of books you read, nor the variety of sermons you hear, nor the amount of religious conversation in which you mix, but it is the frequency and earnestness with which you meditate on these things till the truth in them becomes your own and part of your being, that ensures your growth.

**– Frederick W. Robertson**

### నూతన సబ్స్క్రిప్షన్ అమౌంట్ వివరాలు

హార్డ్ + సాఫ్ట్ కాపీ (సంవత్సరానికి)

విద్యార్థులకు - రూ. 150/-

గ్రాడ్యుయేట్లకు - రూ. 300/-

హార్డ్ + సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

విద్యార్థులకు, గ్రాడ్యుయేట్లకు - రూ. 2000/-

సాఫ్ట్ కాపీ (లైఫ్ - 10 సం॥రాలు)

ఓవర్సీస్‌కు మాత్రమే - రూ. 2000/-

అవగాహన



# ఎరుగు – ఎదుగు

## శ్రమలలో సైతం ...

ప్రస్తుతం క్రైస్తవ్యమంతా ఆశీర్వాదాలతోను, ఆరోగ్యంతోను, స్వస్థతలతోను, సమృద్ధితో, సంపదలతోను, సంతోషాలతోను నిండిపోయింది. ఏ సభలలో చూసిన ఆశీర్వాదపు జల్లులతో కాదు, ఆశీర్వాదపు వరదలతో ముంచుతున్నారు. ప్రభువైన క్రీస్తును నమ్ముకుంటే పరిస్థితి మారి పోవాల్సిందే, పొజిషన్ మారిపోవాల్సిందే, జీతం మారిపోవాల్సిందే, జీవన ప్రమాణాలు మారి పోవాల్సిందే. హృదయం మారడం, జీవితం మారడం అనేవి కాలం చెల్లిన సంగతిలా ఆలోచిస్తున్నారు.

చాలామంది క్రీస్తును నమ్ముకోవడం, వెంబడించడం అంటే అన్ని కలిసి రావడం, అంతా పచ్చగా ఉండడం, కోరుకున్నవన్నీ అక్షరాలా జరిగి పోవడం అనే భ్రమలో భక్తిని కొనసాగుతున్నారు.

ఇటువంటి పరిస్థితుల్లో 'శ్రమలు' అనే మాట ఎంతో చేదుగాను, ఎంతో కష్టంగాను ఉంది. విశ్వాసి జీవితంలో శ్రమలు వచ్చాయంటే వారు ఏదో పాపం చేశారనే అభిప్రాయం చాలా బలంగా విశ్వాసులలో నాటుకుపోయింది.

అందుకే జాన్ పైపర్ మాటలు ఆలోచిస్తే, "ఆయన పిల్లల పట్ల ఆయన ప్రేమను ఆరోగ్యం, సంపద, సుఖసౌఖ్యంతో కొలిచినట్లయితే, దేవుడు అపొస్తలుడైన పౌలును అసహ్యించుకున్నట్లే". ఎందుకంటే, అపొస్తలుడైన పౌలు జీవితమంతా శ్రమలతో, కష్టాలతో నిండి ఉంది.

ఈ మాట ఎంత వాస్తవమో కదా! ఎందుకంటే, క్రొత్త నిబంధన భక్తుల జీవితాలలో ఆరోగ్యం, సంపద, సుఖసౌఖ్యాలు అనేవి అసలు లెక్కలో లేనివి. మిషనరీలను గమనించిన, మన పితరులను గమనించిన మనకు అర్థమవుతుంది.

ఆశీర్వాదం అనేది భౌతికపరమైనది, వస్తు రూపకమైనది మాత్రమే కాదు. అంతకంటే, ప్రాముఖ్యంగా పరలోక సంబంధమైనది, ఆత్మ సంబంధమైనది.

మనం ఆయన పిల్లలమనే ఆశీర్వాదం కన్న మిన్న ఏమున్నది. ఆయనంటే ఆశీర్వాదం, సంపద, సమృద్ధి ఉండవని కాదు కాని అంతకుమించి "శ్రమలలో" మనలను పరీక్షిస్తాడు, పరిశీలిస్తాడు, ప్రక్షాళన చేస్తాడనే సత్యం అర్థం కావాలి, అంగీకరించాలి.

ఆశీర్వాదాల కోసం ఆయనను వెంబడించడం అలవాటుగా మారిన రోజులలో శ్రమలలో ఆయనను వెంబడించడం కత్తి మీద సాముగా మారింది. అసలు విశ్వాస జీవితంలో శ్రమలను ఒప్పుకొనం, సమస్యలను సహించలేం.

### 1. శ్రమలలో ఎరుగుట

క్రొత్త నిబంధన పుస్తకంలో నుండి పౌలు

జీవితాన్ని ఆలోచించినట్లయితే 'శ్రమలలో ఎరుగుట' అనేది మనకు చక్కగా అర్థమవుతుంది (2 కొరింథీ 2:23-28).

ఎ) శ్రమలలో పౌలు అనుభవం

1. అనేక పర్యాయములు చెరసాలలో ఉన్నాడు
2. అపరిమితంగా దెబ్బలు ఉన్నాడు
3. అనేక మార్లు ప్రాణాపాయంలో ఉన్నాడు
4. అనేక మార్లు బెత్తములతో కొట్టబడినాడు
5. అయిదు మార్లు 39 కొరడా దెబ్బలు తిన్నాడు.
6. రాళ్ళతో కొట్టబడినాడు
7. ముమ్మారు ఓడ పగిలింది.
8. రాత్రి పగలు సముద్రంలో గడిపాడు
9. దొంగల వలన, ప్రయాణములలో, నదులలో, స్వజనుల వలన, అన్య జనుల వలన, పట్టణములలో, అరణ్యములలో, కపట సహోదరుల వలన ఆపదలు
10. ప్రయాసం, కష్టం, ఆకలి దప్పులు, చలిలో, దిగంబరత్వం

ఇందులోని ఒక్క శ్రమ మనం అనుభవించిన తరువాత క్రీస్తును వెంబడించడం అనేది ప్రశ్నార్థకమే కదా!

అయితే ఓ గొప్ప అనుభవం ఏమిటంటే, "అపాయంలో ఉన్నను ఉపాయం లేనివారం కాము, శ్రమపెట్టబడినను విడవబడినవారం కాము" అని పౌలు తన మాటలలోనే చెప్పడం తన పరిణితిని చూపిస్తుంది. దేవుడు శ్రమలలో విడిచిపెట్టే వాడు కాడనేది ఆ మాటలు తెలియజేస్తున్నాయి.

బి) శ్రమలలో పౌలు విడువబడలేదు

1. కష్టాలు, కన్నీరు ఉన్న కాని కరుణామయుని కృప విడిచిపోలేదు
2. భయంకరమైన శ్రమలే కాని ఆదరించబడ్డాడు
3. గాఢాంధకారపు లోయలో నడచిన భీతి చెందలేదు.
4. ఒంటరైన సందర్భాలలో ప్రభువు స్వరం బలపరిచింది.
5. నిరాశ, నిస్పృహ ఉన్న నిరీక్షణ కోల్పోలేదు.
6. నెమ్మది లేకపోయినా విశ్వాసం చలించలేదు
7. విడిచిపెట్టబడినట్లుగా ఉన్న ఆయన అదృశ్య హస్తం తోడు ఉంది.

అందుకే చార్లెస్ స్పర్జన్, " విశ్వాసి ఈ లోకంలో శ్రమలను ధరించుకోకపోతే, పరలోకంలో కిరీటం, ధరించుకోలేడు" అని అంటాడు. విశ్వాసి జీవితం సిలువతో ముడి పెట్టబడినది. "నన్ను వెంబడింప గోరువాడు... తన సిలువను (శ్రమలను) ఎత్తుకొని నన్ను వెంబడింపవలెను" (లూకా 9:23).

శ్రమలను భరిస్తూనే ఆయనను వెంబడించాలనేది ఆయన చిత్తం. "సిలువ (శ్రమలు) లేనిదే - విలువ లేదు" అనేది సత్యం.

సి) శ్రమలలో ఆయనను ఎరుగుట

1. లాభాలను నష్టంగా ఎంచుకొన్నాడు
2. క్రీస్తు నందలి విశ్వాసమును సంపాదించు కొన్నాడు
3. ఆయన మరణ పునరుత్థాన విషయంలో సమానుభవం పొందాడు
4. దేని నిమిత్తం పట్టుబడ్డాడో దాని నిమిత్తం పరిగెత్తాడు
5. గురి యొద్దకే పరిగెత్తాడు

యేసు క్రీస్తు ప్రభువును గూర్చినది ఏ విషయమైన అతి శ్రేష్టమైనదనే విషయం అర్థం చేసుకోవాలి. అందుకనే మంచిది - శ్రేష్టమైన దానిని కోల్పోకూడదు. పౌలుకు జీవితంలో లాభమైనవి (మేలైనవి) నష్టాలుగా చూడడం చేతనైనట్లు మనం చూడగలం. అందుకని ప్రభువు శ్రమలలో పాలివాడినగుట ఎట్టిదో ఎరిగాడు. ఆయనను ఎరుగుట అనేది ఆయనలో గడిపే శ్రేష్టమైన సమయంలో నుండి వస్తుంది.

అప్పుడు "క్రీస్తు ప్రేమ నుండి మనలను ఎడబాపు వాడెవడు? శ్రమయైనను, బాధయైనను, హింసయైనను, కరువైనను, వస్త్రహీనతయైనను, ఉపద్రవమైనను, ఖడ్గమైనను మనలను ఎడబాపునా? అని మనం చెప్పగలం (రోమా 8:35).

"ఏమి ఉన్నను, ఏమి లేకపోయినను" (హబక్కూకు 3:17), "రక్షించినను, రక్షింపకపోయినను" (దాని 3:17), "యెహోవా ఇచ్చెను, యెహోవా తీసుకొనెను" (యోబు) అని చాలా ధైర్యంగా చెప్పగలం. అమూల్యమైన విశ్వాసమును కాపాడుకొనగలం.

## 2. శ్రమలలో ఎదుగుట

పాత నిబంధన పుస్తకంలో నుండి యోసేపు జీవితాన్ని ఆలోచించినట్లయితే 'శ్రమలలో సైతం ఎదుగుట' అనేది మనకు చక్కగా అర్థమవు తుంది.

### ఎ) యోసేపు బాల్యంలో శ్రమలు

1) చెడుతనం గలిగిన అన్నలు
2. పగబట్టిన అన్నలు
3. అసూయ కలిగిన అన్నలు
4. చంపుటకు ఆలోచన చేసిన అన్నలు
5. ఐక్యత లేని కుటుంబం

ఇటువంటి వారి మధ్యలో యోసేపు జీవితం సాగింది. కాబట్టి, యోసేపు 'అమూల్ బేబి' మాత్రం కాదు అని అర్థమవుతుంది. యోసేపు బాల్యం 'శ్రమల' గుండానే వెళ్ళింది. రక్తం పంచుకొని పుట్టిన అన్నలే చంపాలని, అవకాశం కోసం చూస్తుండడం ఎంతో కష్టం కదా!

### బి) యోసేపు యవ్వనంలో శ్రమలు

#### 1) గుంత అనుభవం

అకారణంగా అన్నదమ్ములందరు కలసి యోసేపును గుంతలో పడవేశారు, అమ్మబడినాడు (20 తులముల వెండికి), అబద్ధంగా చేయబడినాడు (చనిపోయినాడు అని చెప్పిరి).

#### 2) జైలు గది అనుభవం

అన్యాయంగా వ్యభిచారం ముద్రను పొందాడు, అన్యాయంగా చెరసాలలో ఖైది అయినాడు, అలోచనలలో (ఎవరైతే మేలు పొందినారో, వారి ఆలోచనలతో రెండు సంవత్సరాల వరకు లేదు (ఆది 40:1,9; 40:23).

అయితే దేవుడు నమ్మదగినవాడు, యోసేపు జీవితంలో శ్రమల గుండా వెళ్ళినప్పటికి అతని యదార్థతను బట్టి, పరిశుద్ధతను బట్టి యెహోవా అతనికి తోడైయుండెను (ఆది 39:2, 21, 23).

### సి) యోసేపు శ్రమలలో సైతం ఎదిగాడు

#### 1) అవకాశాలు ఉన్నా సోమరిగా లేదు

ఇంట్లో వయసులో చిన్నవాడు కాని పని చెయ్యడం యోసేపుకి తెలుసు. గారాభంగా పెరగలేదు. పని చేయడం తెలుసు. (హెబ్రోను నుండి షెకెమ్‌నకు వెళ్ళాడు, అక్కడ నుండి దోతాను వెళ్ళాడు) చిన్నవాడైనప్పటికీ కష్టించి పని చేయడం తెలుసు.

#### 2) అవకావాలు ఉన్న దేవుని ఏమి అనలేదు

అకారణంగా అన్నలు చంపడానికి ఆలోచన చేసి, గుంటలో పడవేసి, ఆ తరువాత మిద్యానీయులకు అమ్మివేసిన, దేవుని మీద సణగ లేదు, గొణగ లేదు, ఆయన మీద అలగలేదు.

#### 3) అవకాశాలు ఉన్న ఆస్థిని ఆశించలేదు

పోతిపరు తనకు కలిగినదంతా యోసేపు చేతికి అప్పగించి, ఆహారం తినుట తప్ప తనకు ఏమి ఉన్నదో, ఏమి లేదో విచారించినవాడు కాడు (ఆది 39:5,6). ఆస్థిని కాజేయడానికి చాలామంచి అవకాశం, కాని అలా చేయలేదు.

#### 4) అవకాశాలు ఉన్న పరస్త్రీని ఆశించలేదు

తనను ఇష్టపడి వచ్చిన పోతిపరు భార్య, తనే చొరవ తీసుకుంది. చుట్టు ఎవరులేరు, యోసేపు వయసులో ఉన్నాడు. భలే మంచి అవకాశం... కాని పాపమును దుష్కార్యంగా చూశాడు, దేవునికి వ్యతిరేకమైనదిగా చూశాడు.

#### 5) అవకాశాలు ఉన్న పగ తీర్చుకొనలేదు

సొంత అన్నలు, తమ దేశంలో కరువు రావడాన్ని బట్టి, ధాన్యం ఐగుప్తులో ఉన్నదని ఎరిగి, యోసేపు చెంత చేరినప్పుడు... పగ తీర్చుకోవడానికి అవకాశం ఉన్నా పగ తీర్చుకొనలేదు.

శ్రమలలో, అవకాశలు ఉన్నప్పటికీ యదార్థతను, పరిశుద్ధతను కాపాడుకున్న కారణాన్ని బట్టి నమ్మదగిన దేవుడు యోసేపును రాజభవనంలోకి తీసుకెళ్ళాడు.

యెహోవా, "యోసేపునకు తోడై యుండెను"... ఎంత ఆదరణ కలిగించే మాట, అనుభవం.


కాబట్టి,క్రైస్తవులంగా, విశ్వాస యాత్రను కొనసాగిస్తున్నప్పుడు అనేకమైన ఆపదలు, అవమానాలు, ఆందోళనలు, అవహేళనలు, అపనిందలు, అనారోగ్యాలు, అనానుకూల పరిస్థితులు, అప్పులు, అక్కరలు, అవసరాలు... వంటివి అనేకం వచ్చినప్పటికీ ఆయన "హస్తం" తోడై ఉంటుంది.

ఆయనకు ఇమ్మానుయేలు అనే పేరు కూడా ఉంది. మనకు తోడైయుంటాడు. ఆయన మన కాపరి, మంచి కాపరి, ప్రాణమిచ్చిన కాపరి. శ్రమలలో సైతం మనలను విడిచిపెట్టడు. పౌలు వలె శ్రమలలో ఆయనను ఎరుగుటకు, యోసేపు వలె శ్రమలలో ఆయనలో ఎదుగుటకు ప్రభువు కృప మన ప్రతి మెట్టులో, ప్రతి మార్గంలో మనకు తోడుగా ఉంటుంది..కాబట్టి,

**ఆయనను చక్కగా ఎరుగుదాం**
**ఆయనలో చక్కగా ఎదుగుదాం**
**శ్రమలలో సైతం ...**

**– యం. గాలయ్య**
అసిస్టెంట్ ప్రొఫెసర్,
యస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల, భీమవరం

# జనవరి '23 పజిల్ - జెఫన్యా (1-3 అధ్యాయాలు)



**అడ్డం**

3. ఆ దినమందు ------ లో రోదన శబ్దం వినబడును.
5. జెఫన్యాకు యెహోవా వాక్కు ప్రత్యక్షమైనప్పుడు యూదా రాజు ఎవరు?
6. ఏమియు విడవకుండ భూమి మీదనున్న సమస్తమును నేను -------- ; ఇదే యెహోవా వాక్కు.
7. యెహోవా కోపాన్ని మీ మీదకి రాక మునుపే, యెహోవా ఉగ్రత దినం రాకముందే ------
8. ఏ పట్టణం నిర్జనమగునని చెప్పబడింది?
11. ఆ పట్టణం దేవుని మాట ఆలకించదు, శిక్షకు లోబడదు, యెహోవా యందు విశ్వాసముంచదు, దాని ------ రాదు.
12. -------- మరియొకటి లేదని మురియుచు, ఉత్సాహపడుచు నిర్విచారంగా ఉండిన పట్టణం ఇదే.
13. జనులు యెహోవా దృష్టికి పాపం చేసిరి గనుక నేను వారి మీదికి ఉపద్రవం రప్పింపబోవుచున్నాను. వారి రక్తం ------ కారును.
14. వారి ఆస్తి దోపుడు సొమ్మగును, వారి ఇండ్లు పాడైపోవును. వారు ------ లు నాటుదురు గాని వాటి రసమును పానము చేయరు (కుడి నుండి).
17. ఆ కాలమున యెహోవా ఏమి పట్టుకొని యెరూషలేమును పరిశోధిస్తానని అంటున్నాడు?
18. యెహోవాను వెదుకుడి, మీరు వెదకి వినయం గలవారై నీతిని అనుసరించిన యెడల ఒకవేళ ఆయన ఉగ్రత దినమున మీరు ------ .
19. దేవుడైన యెహోవా యూదా వారిని కటాక్షించి వారిని చెరలో నుండి రప్పించగా అస్తమయమున వారు ఎవరి ఇండ్లలో పండుకోందురు? (కుడి నుండి)
21. ఆ దినం ------, శ్రమయు, ఉపద్రవమును మహానాశనమును కమ్ముదినం (కుడినుండి)

**నిలువు**

1. జెఫన్యా ఎవరి కుమారుడు?
2. దేశంలో సాత్వికులై ఆయన న్యాయవిధుల ననుసరించు సమస్త దీనులారా, యెహోవాను --------
3. భూమి మీద ఎవరును లేకుండ -------- నిర్మూలము చేసెదను. ఇదే యెహోవా వాక్కు.
4. యెహోవా దినమందు కొండల దిక్కు నుండి ఏమి వచ్చును? (క్రింది నుండి)
9. ఆ దినమున ప్రాకారములు గల పట్టణముల దగ్గరను, ఎత్తయిన గోపురముల దగ్గరను యుద్ధ ఘోషణయు -------- ను వినబడును.
10. అమ్మోరు వారు పలికినవి ఏమి తనకు వినబడెనని యెహోవా చెబుతున్నాడు?
13. ఎక్రోను పట్టణం ఏమి చేయబడునని చెప్పబడింది?
15. ------ గొఱ్ఱెల కాపరులు దిగు మేత స్థలమగును.
16. జనులు యెహోవా దృష్టికి పాపం చేసిరి గనుక వారి మీదికి ఏమి రప్పింపబోవుచున్నాడు? (క్రింది నుండి)
17. దుఃఖితులగు ------ యెహోవా నామం నాశ్రయించు జనశేషముగా నీ మధ్య నుండ నిత్తును.
20. ఆ కాలమున వారు చూచుచుండగా వారిని ఎక్కడ నుండి రప్పించి, సమకూర్చి, నడిపింతునని దేవుడు చెబుతున్నాడు (క్రింది నుండి).
21. ముష్కరమైన పట్టణపు అధిపతులు ఏ జంతువుతో పోల్చబడ్డారు? (క్రింది నుండి)

– సునీత రవిబాబు,
గ్రాడ్యుయేట్, మహబూబ్‌నగర్




(Continued from Dec'22 Issue)

## 4. Family authority and Responsibilities

### Responsibilities of Husband (Eph 5:25-33)

In this passage, as far as his role in the home is concerned, is the leader of his house. In the home, there should be nothing that goes on without the husband's awareness or approval.

A leader delegates responsibilities. He has to recognize and learn to utilize the gifts and abilities of his wife in the operation of the home. This makes him a good manager. He has recognized her abilities and he has given her the liberty and responsibility to exercise those gifts. The godly man utilizes his wife's gifts and abilities in certain areas to make a complete team effort to operate that home.

Husbands, love your wives, even as Christ also loved the church and gave Himself for it. When the husbands make the decisions as head of the house, his decisions should be based on love for his wife and his children.

If the husband is willing to die for his wife, she should be willing to live for him. Jesus was willing to die for the church – that is, for sinners who became His church. As a result, the Bible tells us, we should be willing to live for Him out of gratitude. That is the way

it works. Husbands should love their wives as Christ loves the church. They should love their wives so that they know that they are loved.

### Responsibilities of Wife (Eph. 5:22, 24)

Eph. 5:22 says, "Wives, submit yourselves unto your own husbands, as unto the Lord." And verse 24 says, "Therefore as the church is subject unto Christ, so let the wives be to their own husbands in everything." The word submit identifies one of the aspects of the role of a Christian wife. She is to submit to her husband's management. The Greek word translated submit means "to rank under, to be under obedience."

This is true freedom for the wife. In God's world, there is no such thing as freedom without a structured relationship. A derailed train is not free; it is free to make progress only if it is on the right track.

In Gen.2:18, it is described as one who is a suitable helper: "It is not good that the man should be alone; I will make him a help meet for him." The noun help in this verse means "helper, assistant." According to the Scriptures, then, the wife is to be a suitable helper, a suitable assistant to her husband. The Bible does not say that a woman should not work outside her house (Pro.31:24). But it does imply that a woman must take care of the responsibilities in her house first.

## 5. Foundations

### Love

Biblical love is defined as the attitude of seeking the highest good of the loved person without considering the cost of self. Husbands then are commanded to seek the highest good of their wives without considering what it will cost them to do so. This is the "Agape" love. So a husband should constantly express his love for his wife through his words, a tender touch etc., A wife never gets tired of hearing the words, "I Love You".

### Sexual Faithfulness

Everyone has to understand that, sex is God's idea He designed it and sex is not dirty but holy. Sex is not just to give birth but also it is intended for enjoyment within the boundaries of marriage. Sex outside marriage has consequences. Sexuality and spirituality are not enemies but friends. Sexuality is not just about our physical desires but a basic drive towards communion.

### Forgiveness

Forgiveness should be at the very heart of our Christian life. Forgiveness is an act of will, and the will can function regardless of the temperature of the heart.

True forgiveness is not an action after the fact, it is an attitude with which you enter each moment. To grant free pardon for or remission of any offense or debt to give up all claims. God grants pardon freely. We also, are to grant pardon freely, not extract payment for forgiveness. Forgiveness is not an option, it is a command (Col. 3:13, Mat. 6:14-15).

If we do not forgive, we are "delivered... to the tormentors" (Matt 18:34). Unforgiveness can manifest in physical and mental illness. Unforgiveness is often the root of demonic strongholds. Unforgiveness affects the one refusing to forgive as well as the one not forgiven. Unforgiveness blocks the promises of God (Mt 5:23,24). When you have forgiven much,you can expect to receive much love. (Mt 7:1-5; Luke 6:37).

"Forgiveness does not change the past, but it does enlarge the future" – Paul Boese

### Time

A husband should take time to show

genuine interest in his wife through good conversation and sharing his things with her. He should take interest in her things and enquire about her difficulties, needs, problems, joy, and sorrows. He should also spend a good amount of time praying together and reading God's Word together. By spending time, he can understand her language and her personality or needs.

### Trust Your Spouse

Some wives are in the habit of suspecting ever moving of their husbands. They want to accompany them everywhere if possible. If the husband is delayed from work or goes somewhere else some wives grill their husbands with questions. Such wives should learn to cast their care upon the Lord and trust their husbands. There should never be mistrust between a husband and wife.

### Communication

Healthy proactive communication is one of the best forms of adolescent encouragement. Good communication can prevent more conflicts than correction can solve. Communication serves as a vehicle to transfer thoughts, emotions, feelings, and ideas, but it doesn't just happen.

### Family Altars

God desires family altars in the home (Deut. 6:6-7) All the members of the family will come together to learn from God. God speaks to his children so that all can grow in Christian values. God's character, faithfulness and authority can be learned. God's goodness and presence can be experienced so that our children will put their faith in the Lord. They can understand God's plans for their lives. Father is responsible for the family altars. Keeping because of the ability of their children; Family altars are to be planned systematically and in a disciplined manner. See that all the members of the family are involved in the Family Altar.

Protect your Family Altar timings from all the disturbances even from visitors to your home. Our children can be taught how to study God's word, bring out Biblical principles, apply it to their personal lives and how to pray. We can learn some lessons from the life of Job. God himself testified about his integrity and uprightness. He has taken care and put all efforts so that all the family members live a life pleasing to God. As Joshua said "As for me and my house we will serve the Lord" (Joshua 24:15) should become the motto for our home so that all the family members can grow in the likeness of Christ and get blessings from the Lord.

### Children

"Behold children are a heritage from the Lord, The fruit of the womb is a reward" (Psalm 127:3). We have to understand that God has given children to you with expectations.

### Managing Finances (I Tim 6:6-10, Phil 4:11-13, Heb. 13:5)

Now-a-day's generally both husbands and wives are working and earning. We know most of the time that; the root cause of conflicts in the family is money. As children of God, our attitude towards money is very important. Some graduates are entering into marital relationships without proper financial preparation which leads to debts after the wedding. Take care. We have to earn money at the same time we should be more careful about the love for money because it is the root cause of all evil. We need to be satisfied with what we have. Even a godly man, Agur in Pro 30:8,9—doubted that "If he was given poverty, he may steal, If he was given riches, he may forget".

Therefore we should not be care-

less in financial matters assuming that God would provide (Deut. 8:3). According to our family needs, we need to plan a budget for our finances, with the consultation of family members.

However, the husband is finally responsible for the decisions taken and their consequences. We have to be more careful in making loans. Avoid loans as far as possible. We can plan for the purchase of necessary things, after taking out tithe and fixed expenditure in the month including savings. Being graduate families, we must learn to give sacrificially according to the need in the ministry. The grace of giving should be practiced in our homes as exercised by the church at Macedonia (II Cor.8:1-4).

## Conclusion

IIn the present world, we must refine our families as per God's word in all aspects of the family's roles and responsibilities. If we refine ourselves, then we can show our God in our lives. The refined family can love each other and be committed to each other. A refined family is a family like a light in this dark world.

(The article on “Refined Family” is presented in CTR SPICON’22 seminar)

- **Dr. R. Sudarshan & Paran Jyothi,**
Hyderabad

++++++++

# నోటిఫికేషన్

## టీఎస్ పీఎస్సీలో 128 ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్ పీఎస్సీ).. తెలంగాణ రాష్ట్ర కళాశాల, సాంకేతిక విద్య కమిషనరేట్ల పరిధిలో ఫిజికల్ డైరెక్టర్ పోస్టులు భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**మొత్తం పోస్టుల సంఖ్య:** 128

**పోస్టుల వివరాలు**

సాంకేతిక విద్యలో ఫిజికల్ డైరెక్టర్–37(మల్టీ జోన్ 1–18, మల్టీ జోన్ 2–19) ఇంటర్మీడియట్ విద్యలో ఫిజికల్ డైరెక్టర్–91 (మల్టీ జోన్ 1–55, మల్టీ జోన్ 2–36).

**అర్హత:** పోస్టును అనుసరించి మంచి అకడమిక్ రికార్డుతో ఎంపీఈడీ (ఫిజికల్ ఎడ్యుకేషన్/ఫిజికల్ ఎడ్యుకేషన్ సైన్స్), నెట్, స్లెట్, సెట్, పీహెచ్ ఉత్తీర్ణులై ఉండాలి. వయసు: 01.07.2022 నాటికి 18 నుంచి 44 ఏళ్ల మధ్య ఉండాలి.

**వేతనం:** నెలకు పీడీ(టెక్నికల్ ఎడ్యుకేషన్)–లెవల్ 9ఎ–రూ. 56,100, లెవల్ 10– రూ.57,700, పీడీ(ఇంటర్మీడియట్ విద్య)– రూ. 54,220 నుంచి రూ.1,33,630 చెల్లిస్తారు.


**ఎంపిక విధానం:** రాతపరీక్ష (ఆబ్జెక్టివ్ టైప్), సర్టిఫికేట్ వెరిఫికేషన్ ఆధారంగా ఎంపికచేస్తారు.

**ఆన్లైన్ దరఖాస్తు ప్రారంభ తేది:** 06.01.2023

**ఆన్లైన్ దరఖాస్తులకు చివరి తేది:** 27.01.2023

**పరీక్ష తేది:** ఏప్రిల్–2023

**వెబ్సైట్:** https://www.tspsc.gov.in/



# రఫ్ నోట్‌బుక్

అబ్బా! ఈవాళ తీరిక దొరికింది అనుకుంటూ సోఫాలో చతికిలపడ్డా. నన్ను డిస్టర్బ్ చేసే తీరిక ఇంట్లో ఎవరికి లేదనుకుంటా, నా భార్య కిచెన్‌లో బిజీగా ఉంది. పిల్లలు పెద్దాడు హోంవర్కు చేసుకుంటుంటే చిన్నాడు ఆడుకుంటున్నాడు. ఆఫీసులో పని ఎక్కువ అవ్వడం మూలాన నా శరీరంతో పాటు మనసు విశ్రాంతిని కోరుకుంటున్నట్లు అన్పించింది. చర్చ్ క్రిస్మస్, నైబర్స్‌తో క్రిస్మస్, స్టూడెంట్ క్రిస్మస్ అంటూ క్షణం తీరిక లేకుండా ఎంతో హడావిడిగా క్రిస్మస్ వచ్చి వెళ్ళిపోయింది. డబ్బులు కూడా లెక్క లేకుండా చాలా ఆర్భాటంగానే ఖర్చయినాయి. ఏదో తెలియని అశాంతి మనసంతా నిండుకుంది. ఎంతో కష్టపడి ఉద్యోగం చేసత్తా లక్షలు గడిస్తున్నాను. నాతో సరి సమానంగా ఉద్యోగం చేస్తూ సంపాదించే భార్య, ఇద్దరు ఆరోగ్యకరమైన, అందమైన పిల్లలు. సొంత ఇల్లు, కారు, సొంత ఊర్లో ఉన్న ఆస్తులు. ఏవీ తక్కువ లేవతనకి. అన్నిటి కంటే చెప్పుకోదగ్గ గొప్ప విషయమేమిటంటే విద్యార్థి దశలోనే రక్షించబడడం. ఆ తరువాత ఎంతో యాక్టివ్‌గా మినిస్ట్రీలో ఇన్‌వాల్వ్ అవ్వడం ఆ తరువాత ఉద్యోగంలో ఒక ఉన్నత స్థాయికి చేరుకోవడం వల్ల బాధ్యతలు ఎక్కువయ్యాయి. క్షణం తీరిక ఉండడం లేదు. దేవుని పనిపట్ల అప్పుడున్న ఆసక్తి, ఆపేక్ష, ఆరాటం ఇప్పుడేమి లేవు తనకి. ఆత్మీయ జీవితం ఏదో మొక్కుబడిగా సాగుతుంది. చర్చిలో, ఇయు మినిస్ట్రీలో గుర్తింపు కోసం ప్రాకులాట తప్ప భారం, బాధ్యత కలగడం లేదు.

ఏదో అశాంతి... అసంతృప్తి... నిరాశ... నిసృహా... తల భారం అన్పించింది తల నొక్కు కుంటుంటే... నాకు ఏం కావాలో నా

మనసెరిగిన నా భార్య వేడి వేడి టీ కప్పును చిరునవ్వుతో అందించింది. ఆమెనలా చూడగానే తలభారం తగ్గినట్లనిపించింది. కానీ మనసులో ఏదో తెలియని లోటు... అశాంతి. లేని నవ్వును ముఖంపై పులుముకుంటూ చిరునవ్వుతో థ్యాంక్స్ అంటూ అందుకొని 'టీ' త్రాగుతున్నానే గాని ఆలోచనలు... అశాంతి వీడడం లేదు. ఇది ఈ రోజుటి సమస్య గాదు. గత కొన్ని సంవత్సరాలుగా ఇదే పరిస్థితి. యాంత్రికమైన జీవితం అలవాటయ్యింది.

ఇంతలో ఉన్నట్లుండి "అమ్మా నా రఫ్ నోట్ బుక్ ఏదీ?" అంటూ హోంవర్క్ చేస్తున్న పెద్దాడు గావు కేక పెట్టాడు. వాడు పెట్టిన కేకకి ఆడుకుంటున్న చిన్నాడు కూడా ఉలిక్కిపడి ఆడటం మానేశాడు ఒకక్షణం. విన్నీ! ఏంటా గావుకేకలు అన్నాను నేను అసహనంగా. డాడీ! నా రఫ్ బుక్ కన్పించడం లేదు మళ్ళీ గావు కేక వేశాడు. ఎక్కడో అక్కడే ఉండి ఉంటుంది చూడు అంటూ కిచెన్‌లో నుండి వచ్చింది వాళ్ళమ్మ. లేదమ్మా అంతా వెదికాను. అది లేకపోతే నేను చదవలేను, రాయలేను అంటున్నాడు. ఓన్లీ ఆ రఫ్ బుక్ కోసం చదవడం, రాయడం మానేస్తావా? రఫ్ బుక్ అంటే మెయిన్ బుక్ కాదు కదా? దానికి సరిగ్గా కవర్ పేజీ కూడా లేదు. ఇన్ని నోట్ బుక్స్ ఉండగా అదే కావాలంటావేమిటి? అంది కాస్త కోపంగా. ఏ బుక్ లేకపోయినా రఫ్ బుక్ తీసుకొని వెళ్ళు అంటూ నీవెగా చెప్పేది? అమ్మా! "రఫ్ బుక్ విల్ హ్యావ్ వరస్ట్ కడింషన్ బికాజ్ ఇట్ బేర్స్ ద లోడ్స్ అండ్ రెస్పాన్స్‌బిలిటీస్ ఆఫ్ ఆల్ అదర్ సబ్జెక్స్" అని మా క్లాస్ టీచర్ చెప్పారు అన్నాడు వాడు ఆవేశంగా.

"ఓన్లీ బికాజ్ ఆఫ్ ద ప్రజన్స్ ఆఫ్ రఫ్ బుక్, ఫెయిర్ బుక్స్ ఆఫ్ సబ్జెక్ట్స్ ఆర్ ఫౌండ్ వెరీ నీట్ అండ్ టైడి, వెల్ మైయిన్‌టైన్ట్ అండ్ డెకోరేట్డ్" అన్నాడు వాళ్ళ క్లాస్ టీచర్ లాగా యాక్ట్ చేస్తూ.

అబ్బో! భలే చెప్తున్నావ్‌లే! అంటూ ఆ రఫ్ బుక్‌ను వెతకడంలో సాయం చేస్తున్నది ఆమె.

కేవలం తొమ్మిదవ తరగతి చదువుతున్న విన్నీకి ఎంత అవగాహన ఆ రఫ్ బుక్ పట్ల అన్పించింది నాకు వారిద్దరి మధ్య సంభాషణ విన్న తరువాత.

అవును కదా! నిజమే ఆ రఫ్ బుక్ వల్లనే కదా! మిగితా నోట్ బుక్స్ అన్నీ చాలా చక్కగా కన్పిస్తాయి. అన్ని సబ్జెక్టు భారం మోసేది రఫ్ బుక్కే కదా! దానికంటూ ఓ అందమైన రూపం గుర్తింపూ లేకపోయినా, మిగతా బుక్స్ చక్కగా ఉండడానికి, గుర్తింపు పొందడానికి సపోర్ట్ చేసేది అదే కదా! అన్పించింది నాకు. తెరముందుకు వచ్చి చేసే పని ఎంతో గుర్తింపును పేరును తెస్తుంది. తెర వెనుక ఉండి కూడా ఎంతో మీనింగ్‌ఫుల్‌గా వర్క్ చేయవచ్చు. ఒక రఫ్ బుక్ ఉంటే మిగతా బుక్స్ అన్నీ ఎంత నీట్‌గా ఉంటాయో ఒక విశ్వాసి తన చుట్టూ ఉన్న వారికి ఉపయోగకరంగా, ఆనందం పంచుతూ, సహాయంగా, సపోర్ట్ ఇచ్చేవారిగా, ఆదరించేవారిగా ఉండడంలో తప్పులేదుగా అన్పించింది నాకు. సంపాదన కొరకు, గుర్తింపు కొరకు ప్రాకులాడ్డం తప్ప. మేలైనవి, రమ్యమైనవి, ఖ్యాతి గలవి ఏమిటో మరిచిపోయాను. ప్చ్!

"మీ పిలుపును ఏర్పాటును నిశ్చయము చేసుకొనుటకు మరి జాగ్రత్త పడుడి (2 పేతు 1:10). గుర్తొచ్చింది కీడు చేసి శ్రమపడుట కంటే మేలు చేసి శ్రమపడుట బహు మంచిది అని కూడా గుర్తొచ్చింది. ఏది? ఎక్కడ? నా ఆత్మీయ పరిపకత్వం దేవునితో సరిగానే ఉన్నాను అనే భ్రమలో దేవునికి దూరమవుతూ లోకానికి దగ్గర అవుతున్నాను అనే విషయం గుర్తొచ్చి దేవా! నీ చిత్తానికి తావులేకుండా నా ఇష్టాలు నేరవేర్చుకోవడానికి గతించిన కాలమే చాలు. ఈ నూతన సంవత్సరంలోనైనా నా పిలుపుకు తగినట్లు నడవడానికి, నీలో ఎదగడానికి, నీకు కలిగిన మనసు కలిగి జీవించడానికి సాయం చెయ్యి. నాకు ప్రశాంతతను అనుగ్రహించు. నీవిచ్చిన సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి సాయం చెయ్యి అని ప్రార్థిస్తూ... పెద్దాడి వైపు చూశా. వాడికి తన రఫ్ బుక్ దొరికిందనుకుంటా. దానిలో ఉన్న వాటిని ఫెయిర్ బుక్‌లో రాస్తూ చాల ప్రశాంతంగా కన్పించాడు. సహజమైన చిరునవ్వు మెరిసింది నా పెదాలపై.

– చేగూడి శ్యామలా కృపారావ్,
టీచర్ మరియు గ్రాడ్యుయేట్, ఎ.జి జోన్



# Grow Up

Faith in Christ is a royal privilege, a commanded duty, and a shield to quench all the fiery darts of the wicked. It is a vital link with God, a spiritual fusion that unites us with Christ, and when possessed in the size of an electric fuse, it illuminated the stormy, darkened highways of life and transplanted our soul from hell to heaven. It is given to us as a divine passport and a warrant that hell cannot refute and heaven cannot withdraw.

As a result, we have the strange and wonderful authority from God to be Christ for others, as well as God's very presence and love. Paul wrote in Colossians 1:28: "We proclaim him [Christ], admonishing and teaching everyone with all wisdom, so that we may present everyone perfect in Christ." (Colossians 1:28) The word translated "perfect" is a word that means "mature, fully grown, complete, or finished.

"Justified by faith, completely washed and fully clothed through the righteousness descending from the treasury of God, God's ultimate plan for us is to cultivate the same righteousness, grow in maturity through the Holy Spirit, the teacher in us, until we all reach the unity in faith and in the knowledge of the Son of God attaining to the whole measure of the fullness of Christ - Christ's perfect humanity (Ephesians 4:13). Though spiritual discipline leading to growth is often demanding, the hunger for spiritual maturity must be at the very heart of

our being and should be a constant pursuit. Honoring God as his authority and source, continuous obedience to the word of God without question or hesitation, and spiritual sensitivity were a part of Paul's lifestyle, which made him a powerful instrument in God's hand and efficient enough to boldly proclaim "Imitate me as I imitate Christ" even through the furnace of affliction.

Walking through life with God consciousness instilled in him discipline, love, compassion, peace, humility, and a passionate and persistent focus on the crown that will last forever, transforming him into God's man of influence and the most outstanding personality that Christian faith has ever produced. Regular and systematic time with the scriptures - the breath and wisdom of God - creates in us the enthusiasm and courage to exercise God's standards for our lives.

As a result of the believer's trusting love in God's faithfulness to his promises, he becomes an invincible God-fearing individual pressing towards eternity.

Unto him who is able to keep us from falling and to present us faultless before the presence of his glory with exceeding joy, be all glory!

## Bibliography:


1. Faith – Charles Spurgeon
2. Designed to be like him – J. Dwight Pentecost
3. Faith the link with god's power – Reinhard Bonnke
4. God's man of Influence – Jim George



**- Mercy Ravi Prasad, Graduate,**
**Saidabad Zone.**


✦✦✦✦✦✦✦✦

## డిసెంబర్'22 పజిల్ - హగ్గయి (1-2 అధ్యాయాలు)

**జవాబులు**

**అడ్డం**

1. యెహోషువ
4. కడవరి
6. జెరుబ్బాబెలు
10. శవమును
12. ఆరవ నెల
14. ప్రతిష్ఠితమైన
15. ఆకాశమును భూమిని
19. సింహాసనములు
20. మహిమను
21. సమాధానము
22. ఏబది

**నిలువు**

1. యెహోవా మందిరము
2. దర్యావేషు
3. ఇరువది నాలుగు
5. కష్టార్జితమంతటిని
7. బంగారు
8. చినిగిపోయిన సంచి
9. బలమును
11. ప్రవర్తనను
13. నిబంధన
16. ముద్ర ఉంగరముగా
17. ఇది మొదలుకొని
18. మనస్సును
21. సరంబీ


**విజేత:** డానియేలు, ముంబయి

జీవితగాథ

# బర్తోలోమేయస్ జీగెన్బాల్గ్

## (1682 - 1719)

## ట్రాంక్విబార్ మిషన్ స్థాపకుడు



ఆసియాలో మొట్టమొదటి ఆంగ్ల పుస్తకాన్ని ముద్రించడమే కాకుండా మొదటి తమిళ నిఘంటువును కూడా రచించిన జర్మన్ మిషనరీ బర్తోలోమేయస్ జీగెన్బాల్గ్. అతడు 23 సంవత్సరాల వయస్సులో మొట్ట మొదటి ప్రొటెస్టెంట్ మిషనరీగా భారతదేశం యొక్క ఆగ్నేయ తీరంలోని తమిళనాడులోగల నాగపట్టణం సమీపంలో ఉన్న ట్రాంక్వెబార్ (తమిళ భాషలో తరంగంబాడి) చేరుకున్నాడు. అక్కడ డానిష్ ప్రభుత్వం దాదాపు 300 సంవత్సరాల క్రితం 1706లో ఒక కాలనీని స్థాపించింది.

### బాల్యం మరియు విద్యాభ్యాసం

దక్షిణ భారతదేశపు గొప్ప మిషనరీ అయిన బర్తోలోమేయస్ జీగెన్బాల్గ్ 1682లో సాక్సోనీలోని పల్స్నిట్జ్‌లో (Pulsnitz, Saxony)జన్మించాడు. అతను లూథరన్ చర్చిలో పియటిస్టిక్ ఉద్యమానికి కేంద్రంగా ఉన్న బాలే విశ్వవిద్యాలయంలోఉన్నత విద్యను అభ్యసించాడు. పియటిజం అనేది లూథరనిజంలో ఒక ఉద్యమం. ఇది బైబిల్ సిద్ధాంతం యొక్క ప్రాధాన్యతను వ్యక్తిగత దైవభక్తి మరియు పవిత్ర క్రైస్తవ జీవితాన్ని గడపడానికి ప్రాధాన్యత ఇస్తుంది. అవసరతలో ఉన్న వెనుకబడిన ప్రజల కోసం సామాజిక బాధ్యతను ప్రోత్సహిస్తుంది. తన తల్లిదండ్రులను చిన్నతనంలో కోల్పోయిన అతడు ఉన్నత పాఠశాలలో ఉన్నప్పుడు రక్షణనుభవాన్ని పొందాడు. పదేపదే అనారోగ్యం మరియు బెర్లిన్, హాలే లోని అంతర్గత సంఘర్షణలు అతని అధ్యయనాలకు అంతరాయం కలిగించాయి. కాని మతనాయకులైన జోచిమ్ లాంగే, ఎ.హెచ్.ఫ్రాంక్ ల మార్గదర్శకత్వంలో గ్రీకు, హీబ్రూ భాషలతో సహా అనేక అధ్యయనాలను చేపట్టాడు.

### భారతదేశానికి మిషనరీ ప్రయాణం

డెన్మార్క్ రాజు ఫ్రెడరిక్ IV విదేశాలలో క్రైస్తవేతర ప్రజల మధ్య మిషన్ పనిని చేపట్టడానికి డానిష్ దేశస్థులు తక్కువగా ఆసక్తి చూపినప్పుడు, అతను జర్మనీలో తగిన అభ్యర్థులను కనుగొనమని తన జర్మన్ ఆస్థాన మతగురువు ఫ్రాంజ్ జె. లాంగేతో సంప్రదింపుల జరిపాడు. లుట్కెన్స్ లో ఉన్న జీజెన్బాల్గ్ మరియు అతని తోటి విద్యార్థి హెన్రిచ్ ప్లూషౌలకు తెలియజేశాడు.

భారత ప్రజల మధ్య పనిచేయడం కోసం డెన్మార్క్ రాజు చేసిన విజ్ఞప్తికి ఆయన ప్రతిస్పందించాడు,

మరియు సెప్టెంబర్ 1706లో, జీజెన్బాల్గ్ మరియు హెన్రిచ్ ప్లూషా మొదటి ప్రొటెస్టంట్ మిషనరీలుగా ట్రాంక్వెబార్‌కు చేరుకున్నారు .

## సువార్త ప్రకటన మరియు శ్రమలు

జీగెన్బాల్గ్ మొదట అనువాదకుల సహాయంతో స్థానిక భాషయైన తమిళాన్ని నేర్చుకోవాలని నిశ్చయించుకున్నాడు, బైబిలు అనువాదం కోసందాన్ని ఉపయోగించేందుకు, స్థానికులతో వారి స్వంత భాషలో సంభాషించేందుకు ఉపయోగించేందుకు వీలుగా దానిలో ప్రావీణ్యం సంపాదించుకొనుటకు జీగెన్బాల్గ్ మరియు హెన్రిచ్ పట్టుదలతో తమ ప్రయత్నాలను కొనసాగించారు.

వారు ప్రకటించడం ప్రారంభించిన దాదాపు పది నెలల తర్వాత మొదటి స్థానిక విశ్వాసులకు బాప్తిస్మం ఇచ్చారు. వారి పనిని మిలిటెంట్ హిందువులు మరియు స్థానిక డానిష్ అధికారులు ఇద్దరూ వ్యతిరేకించారు. 1707 మరియు 1708లో, జీగెన్బాల్గ్ స్థానికులను మతమార్పిడి చేయడం ద్వారా తిరుగుబాటును ప్రోత్సహిస్తున్నాడనే ఆరోపణపై నాలుగు నెలలు అతనిని జైలులో ఉంచారు.

సువార్తను గురించిన ప్రతికూల పరిస్థితుల కంటే భారతదేశంలోని వాతావరణ పరిస్థితులను అతడు ఎంతో కష్టంగా ఎదుర్కోవలసి వచ్చింది. జీగెన్బాల్గ్ ఇలా వ్రాశాడు: "నా చర్మం ఎర్రని వస్త్రంలా వుంది. ఇక్కడ వేడి చాలా ఎక్కువగా ఉంటుంది. ముఖ్యంగా ఏప్రిల్ నుండి జూన్ నెలల్లో, గాలి లోతట్టు నుండి చాలా బలంగా వీస్తుంది, వేడి పొయ్యి నుండి నేరుగా వచ్చినట్లు అనిపిస్తుంది."

## తమిళ భాషలో ప్రావీణ్యం కొరకైన కృషి

జీగెన్బాల్గ్ వచ్చిన వెంటనే తమిళం లో అక్షరాలు రాయడం నేర్చుకోవడం ప్రారంభించాడు. మిషనరీలు స్థానిక తమిళ పండిట్ (ఉపాధ్యాయుడు) ను తమతో వచ్చి ఉండమని మరియు వారి ఇంటి నుండి అతని పాఠశాలను నడపమని ఆహ్వానించారు. జీగెన్బాల్గ్ ఈ పాఠశాలలో చిన్న పిల్లలతో నేలపై కూర్చుని ఇసుకలో అక్షరాలు రాయడం ప్రాక్టీస్ చేసేవాడు. ఇది తమిళనాడు గ్రామాలలో 1650 ల ప్రారంభంలో కూడా వాడుకలో ఉన్న చాలా సంప్రదాయ పద్ధతి.

మలబార్ (తమిళ) భాషలో ప్రావీణ్యం సంపాదించడానికి ఆయన పడిన కష్టానికి సంబంధించిన వృత్తాంతం ఈ క్రింది విధంగా ఉంది:

ఉదయం 7 నుంచి 8 గంటల వరకు తాను ఇంతకు ముందు నేర్చుకున్న, రాసిన పదజాలాలను, పదబంధాలను పునరావృతం చేసేవాడు. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక తమిళ కవి లేదా రచయిత సమక్షంలో తాను ఇంతకు ముందు చదవని మలబార్ భాషా పుస్తకాలను చదివేవాడు. అతను వెంటనే అన్ని కొత్త పదాలను, వ్యక్తీకరణలను వ్రాసేవాడు. వచనాన్ని వివరించడంతో పాటు భాషాపరంగా సంక్లిష్టమైన వచనాలను వ్యావహారిక భాషలోకి అనువదించేవాడు. మొదట్లో, జీగెన్బాల్గ్ అనువాదకుడైన అలెప్పొ అనే అనువాదకుడిని కూడా ఉపయోగించుకునేవాడు, ఆ తర్వాత ఆయనను తన సహోద్యోగుల్లో ఒకరికి ఇచ్చాడు. భోజన సమయంలో కూడా, అతనికి ఎవరో ఒకరు చదివి వినిపించేవారు. మధ్యాహ్నం 3 నుంచి 5 గంటల వరకు మరికొన్ని తమిళ పుస్తకాలు చదివేవాడు. సాయంత్రం 7 నుండి 8 గంటల వరకు, అతని కళ్ళపై ఒత్తిడి పడకుండా ఎవరో ఒకరు తమిళ సాహిత్యం నుండి ఆయనకు చదివి వినిపించేవారు. అతను తన స్వంత ప్రసంగం మరియు రచనలో తన శైలిని అనుకరించగల రచయితలకు ప్రాధాన్యత ఇచ్చేవాడు.

అతను త్వరలోనే ఒక ముద్రణాలయాన్ని స్థాపించి, తమిళ భాష మరియు భారతీయ మతం మరియు సంస్కృతి యొక్క అధ్యయనాలను ప్రచురించాడు. 1715లో ఆయన క్రొత్త నిబంధనను తమిళంలోకి అనువదించాడు. 1718లో అతడు తన సహచరులతో కలిసి నిర్మించిన చర్చి భవనం నేటికీ వాడుకలో ఉన్నది.

## రచనలు మరియు శిక్షణా సంస్థలు

జీగెన్బాల్గ్ 1716లో వివాహం చేసుకున్నాడు. ఆ సమయంలోనే నూతనంగా వచ్చిన గవర్నర్ అతనితో ఎంతో స్నేహపూర్వకంగా ఉండేవాడు. స్థానిక మతనాయకుల శిక్షణ కోసం ఆయన ఒక సెమినరీని స్థాపించగలిగాడు. క్రొత్త నిబంధనను, ఆదికాండము నుండి రూతు వరకు అనువదించాడు. తమిళంలో అనేక క్లుప్తమైన రచనలు చేశాడు. రెండు చర్చి భవనాలు నిర్మించడంతో పాటుగా సెమినరీని

ప్రారంభించాడు. 250 మంది స్థానికులు క్రైస్తవులుగా బాప్తిస్మం పొందారు. జీగెన్బాల్గ్ తన యౌవన ప్రాయంలో అది కూడా ఒక పరాయి దేశంలో, ప్రతికూల వాతావరణ పరిస్థితులు, సువార్త ప్రకటించడం విషయంలో స్థానిక ప్రజల వ్యతిరేక దృక్పథం ఉన్నప్పటికీ దేవుని కోసం గొప్ప కార్యాలను సాధించాడు.

### తమిళ సాహిత్య రంగంలో చేసిన కృషి

మిషనరీగా జీగెన్బాల్గ్ తనను తాను మతానికి మాత్రమే పరిమితం చేసుకోని వ్యక్తి. దక్షిణ భారతదేశంలో ఆయన రాక విద్య, ముద్రణ మరియు తమిళ రంగాలలో అనేక మార్గదర్శకమైన అభివృద్ధికి ఎంతో దోహదపడింది.

1674లో అంతరించిపోయిన ముద్రణను జీగెన్బాల్గ్ పునరుద్ధరించారని చరిత్రకారుడు ఎస్.ముత్తయ్య పేర్కొన్నారు. అతను 1712లో ట్రాంక్వెబార్‌లో మొట్టమొదటి తమిళ ముద్రణాలయాన్ని ప్రవేశపెట్టాడు, దీని నుండి మొదటి తమిళ పుస్తకం ముద్రించబడింది.

అతను 1714లో కడుతాసిపట్టరైలో మొదటి కాగితపు మిల్లును కూడా ప్రారంభించాడు. ఆయన ఒక అద్భుతమైన భాషావేత్త. తమిళంలో నిఘంటువును రచించి, తమిళ వ్యాకరణ గద్యాన్ని లాటిన్‌లోకి అనువదించారు. తమిళ భాష, సంస్కృతిపై పలు పుస్తకాలను కూడా ఆయన ప్రచురించారు.

అతని ఇతర రచనలలో తమిళంలో క్రొత్త నిబంధన యొక్క మొదటి అనువాదం మరియు ఐరోపాకు తమిళ సంస్కృతి యొక్క వ్యాఖ్యానం ఉన్నాయి. అతను తన రచనల ద్వారా ఇండో-జర్మన్ సంబంధాలను పెంపొందించడానికి మార్గం సుగమం చేశాడు.

ప్రజలు తమ స్వంత భాష మరియు సాంస్కృతిక మాధ్యమంలో సువార్తను ఉత్తమంగా వింటారని మరియు నేర్చుకుంటారని జీగెన్బాల్గ్ నమ్ముతారు. వారు మొదటిగా తమిళం నేర్చుకొని మరియు హిందూమతాన్ని అర్థం చేసుకున్నారు. జీగెన్బాల్గ్, హెన్రిచ్‌లు తమిళంలో చదవడానికి, వ్రాయడానికి ఒక పాఠశాలను నడిపించారు. అందువల్ల విశ్వసించిన ప్రతి ఒక్కరూ లేఖనాలను చదవగలిగేవారు. జీగెన్బాల్గ్ లేఖనాలను, లూథర్ కాటకిజం మరియు ఇతర క్రైస్తవ రచనలను తమిళంలోకి అనువదించాడు.

జీగెన్బాల్గ్ పుట్టుకతోనే భాషావేత్త. అతను త్వరగా పోర్చుగీసుతో పాటు 'మలబార్' తమిళం నేర్చుకున్నాడు. అతని తమిళ ఉపాధ్యాయుడు ఎల్లాపర్ అనే సహాయకుడు, బీచ్ ఇసుకపై వాటిని గీయడం ద్వారా 'మలబార్' అక్షరాలను నేర్పించాడని చెబుతారు. అతను బోధించడం మరియు అనువదించడంతో పాటు కొత్త ముద్రణా సాంకేతిక పరిజ్ఞానంపై ఆసక్తి కనబరిచాడు మరియు తమిళ భాషపై పుస్తకాలు, నిఘంటువులు మరియు ముద్రణపై మాన్యువల్స్ రాశాడు.

### మొదటి ముద్రణాలయ స్థాపన

1708 నాటికి, అతను చేరుకున్న రెండు సంవత్సరాల తరువాత, జీగెన్బాల్గ్ తాను చదివిన 161 తమిళ పుస్తకాలతో 'బిబ్లిథెస్ మలబార్కే' అనే గ్రంథాన్ని సంకలనం చేశాడు. ఇది ప్రతి పుస్తకంలో ఏమి ఉందో వివరిస్తుంది. 1709లో, జీగెన్బాల్గ్ డెన్మార్క్ నుండి ఒక ముద్రణాలయం కావాలని కోరాడు. బ్లాక్‌లుగా తయారు చేయడానికి అతను తమిళ రకాల చిత్రాలను కూడా హాలేకు తిరిగి పంపాడు. 1712లో హాలే రకం తమిళం బ్లాక్‌లు ట్రాంక్వెబార్‌కు పంపబడ్డాయి. అయితే, అవి చాలా పెద్దగా ఉండటంతో జీగెన్బాల్గ్ స్థానిక కార్మికుల సహాయంతో చిన్న చిన్న రకాలకు మార్చాడు. హాలే రకం నుండి అతను నైపుణ్యంగా కాపీ చేశాడు. 1713లో అతడు తన మొదటి ముద్రణాలయంలో జోహాన్ హెన్రిచ్ స్కోరిక్ అనే జర్మన్ సైనికుడి సహాయంతో పోర్చుగీసు భాషలో భారతదేశంలో తన మొదటి పుస్తకాన్ని ముద్రించాడు.

జోహన్నే ఆడ్లెర్ అనే ఒక ప్రింటర్ ఇద్దరు అప్రెంటిస్‌లతో కలిసి అదే సంవత్సరం జీగెన్ బాల్గ్



యొక్క ముద్రణ పరిశ్రమకు సహాయం చేయడానికి తమిళనాడు తీరానికి వచ్చాడు. ఆడ్లెర్ జీగెన్బాల్గ్ యొక్క ప్రెస్‌ను సరఫరా చేయడానికి ట్రాంక్విబార్ సమీపంలో ఒక టైప్-తయారీ కర్మాగారాన్ని ఏర్పాటు చేశాడు. 1715లో గ్రామంలో ఒక కాగితపు మిల్లును ప్రారంభించాడు. ఆపై ఆడ్లర్ దగ్గర్లో ఒక ప్రింటింగ్ ఇంక్ తయారీ కర్మాగారాన్ని తెరిచాడు. దీనినిబట్టి, జీగెన్బాల్గ్ యొక్క పత్రికలు స్థానికంగా అవసరమైన వనరులను కలిగి ముద్రణా పరిచర్య వేగవంతమయ్యింది.

1716లో, వారు ఆసియాలో మొదటి పుస్తకాన్ని ఆంగ్ల భాషలో, 'ఎ గైడ్ టు ది ఇంగ్లిష్ టంగ్' అనే శీర్షికతో ముద్రించారు. మరుసటి సంవత్సరం, పత్రికలు మరియు పోర్చుగీస్ ఎ.బి.సి పుస్తకాన్ని రూపొందించారు. తరువాతి 100 సంవత్సరాల వరకు ఆ పత్రికలు ఉనికిలో ఉన్నాయి. ఆ తర్వాత ఈ ప్రెస్‌లో ఏదీ ముద్రించబడిన దాఖలాలు లేవు. ట్రాంక్విబార్ ప్రెస్ నుండి ప్రింటింగ్ కళ తంజావూరు, తిరునల్వేలి మరియు తరువాత మద్రాసు (చెన్నై) వరకు వ్యాపించింది. అలాగే బెంగాల్ తీరంలోని శ్రీరాంపూర్‌లోని డానిష్ సెటిల్ మెంట్‌కు కూడా. శ్రీరాంపూర్లో వున్న డానిష్ మిషన్ లోనే విలియం కేరీ, భారతదేశంలో మొట్టమొదటిగా ముద్రణ చేసిన ఘనతను పొందాడు. ఆ తరువాత వచ్చిన ఇతర మిషనరీలు జీగెన్బాల్గ్ యొక్క వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్ళారు.

జీగెన్బాల్గ్ అనేక ఇతర తమిళ-జర్మన్ పండిత గ్రంథాలపై పనిచేశాడు. ఇవి 250 సంవత్సరాల తరువాత హాలేలో మరియు మద్రాసులో మాత్రమే ముద్రించబడ్డాయి. వాటిలో 'నిడివున్న', 'ఉలగ నిది' వంటి గ్రంథాలు ఉన్నాయి. జీగెన్బాల్గ్ మొదటి తమిళ నిఘంటువును రచించి, తమిళ వ్యాకరణ గద్యాన్ని లాటిన్‌లోకి అనువదించాడు. అతను తన రచనల ద్వారా భారత మరియు జర్మనీ దేశాల మధ్య సంబంధాన్ని స్థిరపరచాడు. అతను మొదట కొత్త నిబంధనను తమిళంలోకి 'పుదు ఎట్పాడు' ను అనువదించాడు.


## ముగింపు

ఈ మిషన్ ప్రారంభ సంవత్సరాల్లో ప్రధానంగా జీగెన్బాల్గ్ యొక్క సృజనాత్మక దృష్టి మరియు సామర్థ్యంపై ఆధారపడి పనిచేసింది. అంతులేని కష్టాలలో కూడా జీగెన్బాల్గ్ ఆత్మ విశ్వాసంతో ముందుకు కొనసాగాడు. తీవ్రమైన ప్రార్థన ద్వారా ఊహించని సవాళ్లను ఎదుర్కొన్నాడు. అయినప్పటికీ మిషన్ వారు అతని చర్యలను చాలా విస్తృతంగా ఉత్తరప్రత్యుత్తరాల ద్వారా విశ్లేషించడం ద్వారా అతను ఒత్తిడికి గురయ్యేవాడు.

స్వదేశీ సహాయకుల సహాయంతో, జీగెన్బాల్గ్ త్వరగా తమిళం యొక్క మాట్లాడే మరియు వ్రాయబడిన అక్షరాలపై నియంత్రణను సంపాదించాడు, నిఘంటువులను తయారు చేశాడు, వ్యాకరణాన్ని (1716) ప్రచురించాడు మరియు తమిళ మాన్యుస్క్రిప్టులను సేకరించాడు. ఆ విధంగా అతను దక్షిణ భారత సంస్కృతి, సమాజం మరియు మతం యొక్క పాశ్చాత్య అధ్యయనంలో మార్గదర్శకుడయ్యాడు. అయినప్పటికీ అతని మూడు అనువాదాలు మరియు హిందూ మతంపై అతని రెండు ప్రధాన రచనలు చాలా కాలం ప్రచురించబడలేదు ఎందుకంటే అవి హాలేలో ఆమోదం పొందలేదు. మరోవైపున ఆయన బైబిలును అనువదించాడు - భారతీయ భాషలలో మొట్టమొదటిసారిగా మొత్తం కొత్త నిబంధన, పాత నిబంధన నుండి రూత్ పుస్తకం వరకు ట్రాంక్విబార్‌లో ముద్రించబడ్డాయి. తమిళ శ్లోకాలు, కాటకిజం మరియు ఇతర క్రైస్తవ సాహిత్యం అనువదించబడ్డాయి. బాలురు మరియు బాలికల కోసం పాఠశాలలు స్థాపించబడ్డాయి మరియు భారతీయ సహాయకుల తర్ఫీదు కోసం ఒక సెమినరీ తెరవబడింది. దేశీయ క్రైస్తవ సంఘ విశ్వాసం మరియు ఆరాధన, లూథరన్ మరియు భారతీయ శైలిలో ఉండాలని జీగెన్బాల్గ్ ఆశించాడు. 1719లో డానిష్ మిషన్ కార్యదర్శి క్రిస్టియన్ వెండ్ట్‌తో వివాదం కారణంగా అతను తీవ్ర మనస్తాపానికి గురై తన ముప్పై ఆరవ సంవత్సరాన్ని పూర్తి చేసుకోకముందే ఆకస్మికంగా మరణించాడు. ఆయన 1719 ఫిబ్రవరి 23న తన 37వ యేట మరణించాడు. అతనితో "క్రైస్తవ మిషన్ చరిత్రలో ఒక కొత్త శకం ప్రారంభమైంది" అని చెప్పడంలో ఏమాత్రం అతిశయోక్తి లేదు.

(పై వ్యాసం ఇంటర్నెట్ వనరుల నుండి సేకరించబడినది)

**- రూత్ వినయ్,** ప్రగతినగర్, హైదరాబాద్



# క్రీస్తును ఎరుగుదాం లోతుగా ఎదుగుదాం బహుగా ఫలించుదాం

అప్పుడే స్కూల్ నుండి వచ్చిన రాజుతో కలిసి ఏడ్వడం మొదలు పెట్టింది తల్లి. ఇంతలోనే కాలింగ్ బెల్ కొట్టగానే, తలుపు తీసిన భార్య కళ్ళలో కన్నీరు చూసిన భర్త, ఎందుకు ఏడుస్తున్నావని అడిగాడు. రాజును స్కూల్లో పొట్టిగా ఉన్నాడని ఎగతాళి చేస్తున్నారని బాధపడుతూ చెప్పింది భార్య. ఏ తల్లిదండ్రులకైనా తమ పిల్లలు బాగా ఎదగాలని, అభివృద్ధి చెందాలని ఎన్నో ఆశలతో కలలు కంటారు. అలాగే మన కోసం ప్రాణం పెట్టి తన రక్తంతో మనలను కొన్న మన తండ్రియైన యేసయ్యకు కూడా ఆయన బిడ్డలమైన మనం ఆయనను బాగా ఎరగాలని, ఆత్మీయ లోతుల్లోకి ఎదగాలని, ఆయన కొరకు ఫలించే బిడ్డలంగా జీవించాలని మన పట్ల ఆయనకున్న గొప్ప ఆశ, ప్రణాళిక.

మరణించిన వారికంటే మనం గొప్పవారమని, మంచివారమని, భక్తిపరులమని కాదుగాని దేవుడు మన ఆయుష్షు పొడిగిస్తూ నూతన సంవత్సరములోకి సజీవులుగా ప్రవేశపెట్టింది మనమింకా క్రీస్తు స్వరూపంలోనికి ఎదగాలని, మనం చేయవలసిన పని సంపూర్ణం చేయాలని, ఆయన రాకడ కొరకు ఇంకా సిద్ధపడాలని, ఇతరులను సిద్ధపరచాలని దయగలిగిన దేవుడు ఇంకా మనయెడల దీర్ఘశాంతం వహిస్తున్నాడు.

కాబట్టి, క్రీస్తును బాగుగా ఎరగాలని, ఆయునలో లోతుగా ఎదగాలని, ఆయున కొరకు ఫలించాలని ఈ నూతన సంవత్సరాన్ని మనందరికి దయాకిరీటంగా దరింపజేశాడు (కీర్త 65:11).

1. లోతుగా ఎరగాలి

క్రీస్తును ఎరగడం అంటే, ''క్రీస్తును గూర్చిన జ్ఞానాన్ని పెంపొందించుకోవడం, ఆయన పట్ల మనకున్న ప్రేమలో మరియు విధేయత చూపడంలో మరింత స్థిరంగా ఉండడమే.'' అపొస్తలుడైన పౌలు, క్రీస్తును ఆయన పునరుత్థాన బలాన్ని ఎరగాలని ఎంతో ఆశ కలిగియున్నాడు (ఫిలిప్పీ 3:12-14).

ఆయన ఏవరో మనకు అర్థం కానంతవరకు పేతురు వలె మనం కూడా బలహీనులంగా చంచలత్వం (రెల్లు) కలిగి, భయపడుతూ యేసయ్య నాకు తెలియుదన్నట్లు జీవిస్తుంటాం. కానీ ఎప్పుడైతే ఆయన మనకు అర్థమవుతాడో, ఆయన పునరుత్థాన శక్తిని ఎరుగుతామో, పరిశుద్ధాత్మ శక్తి చేత నింపబడతామో భూమిని తలక్రిందుల ుగా చేసే శిష్యులంగా, ఆయన కొరకు ప్రాణాన్ని సహితం పెట్టడానికి వెనుకాడని బిడ్డలంగా ఉండగలం. మన జీవితాలు నిస్సారంగా, నిస్సత్తువుగా మారడానికి ఒక కారణం "ఆయన ఎవరో మనకు అర్థం కాకపోవడమే."

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన ఫ్రెంచ్ టైట్ రోప్ వాకర్ చార్లస్ బ్లాండిన్ యొక్క అద్భుత కథ దేవుని నిజంగా ఎరగడం అంటే ఏమిటో చెప్పడానికి ఒక నిజమైన ఉదాహరణ. జూన్ 30, 1859న చార్లెస్ బ్లాండిన్ నయాగరా జలపాతం పైన కట్టిన టైట్ రోప్ మీద నడిచిన చరిత్రలో మొదటి వ్యక్తి అయ్యాడు.

25,000 మందికి పైగా ప్రజలు గుమిగూడి ఉధృతంగా ప్రవహించే నీటి నుండి 160 అడుగుల ఎత్తులో చిన్న తాడుపై 1100 అడుగుల పొడవైన టైట్ రోప్ మీద అమెరికా నుండి కెనడాకు ఇటు, అటు చాలాసార్లు నడిచాడు. అతను తాడుపై అడ్డంగా కూడా నడిచేవాడు, ఒకసారి బైస్కిల్ మీద, మరొకసారి కళ్ళు మూసుకొని నడిచేవాడు. ఈ విధంగా ప్రతిసారి ఏదో రకమైన సాహసోపేతమైన ఫీట్స్‌తో టైట్ రోప్‌ను దాటుకుంటూ వెళ్ళేవాడు. జలపాతం గర్జన కంటే జనాల చప్పట్లు ఎక్కువగా ఉండేయి.

అయితే, బ్లాండిన్ అకస్మాత్తుగా ఆగి తన ప్రేక్షకుల ను ఉద్దేశించి, "నేను అ చక్రాల బండిలో ఒక వ్యక్తిని తీసుకువెళ్ళగలనని మీరు నమ్ముతున్నారా?" అన్నాడు. ప్రేక్షకులు ఉత్సాహంగా, "అవును! మీరు ప్రపంచంలోనే గొప్ప టైట్ రోప్ వాకర్. మేము నమ్ముతున్నాం" అన్నారు. "సరే, ఎవరు ఈ చక్రాల బండిలో ఎక్కాలనుకుంటున్నారు?" అన్నాడు. కానీ ఎవరు బ్లాండిన్‌తో పాటు ఆ టైట్ రోప్ మీదుగా వెళ్ళడానికి ధైర్యం చేయలేకపోయారు. మరలా బాండ్లిన్, "నేను మళ్ళీ జలపాతాన్ని దాటగల నని మీరు నమ్ముతున్నారా?" అన్నాడు. ఆ గుంపు తిరిగి, "అవును" అని ఉత్సాహంగా అరిచారు. బ్లాండిన్ ప్రతిస్పందిస్తూ, "నేను ఒక మనిషిని నా వీపు మీద ఎక్కించుకుని జలపాతాన్ని దాటగలనని మీరు నమ్మతున్నారా?" అని అడిగాడు. బ్లాండిన్ చాలా ప్రమాదకరమైన టైట్ రోప్ విన్యాసాలు చేయడం ప్రేక్షకులు చూసారు. మరల బ్లాండిన్, "ఎవరు స్వచ్ఛందంగా వస్తారు?" అని అడిగాడు. జనం మౌనంగా ఉన్నారు. బ్లాండిన్ దగ్గరలో ఉన్న ఒకతన్ని చూస్తూ, "నన్ను నమ్ముతున్నావా?" అని అడిగాడు.

"కష్టం! నా ప్రాణాన్ని పణంగా పెట్టలేను" అని బదులిచ్చాడు. అప్పుడు బ్లాండిన్ తన స్నేహితుడైన హ్యారీని, "నేను నిన్ను తీసుకెళ్ళ గల నని నమ్ముతున్నావా?" అని అడిగాడు.

"అవును బ్లాండిన్, నీవు చేయగలవని నాకు తెలుసు" అని హ్యారీ బదులిచ్చాడు.

అప్పుడు, తన స్నేహితుడిని మరోకసారి "నీవు నన్ను నమ్ముతున్నావా?" అని బ్లాండిన్ ప్రశ్నించాడు.

"అవును బ్లాండిన్, నీవెవరివో నాకు తెలుసు. నేను నిన్ను నిజంగా నమ్ముతున్నాను. అందుకే నా ప్రాణాన్ని నీ చేతిలో పెట్టడానికి ఏ మాత్రం సందేహించట్లేదు" అని తన స్నేహితుడు అన్నాడు.

హ్యారీ టైట్ రోప్ మీదికి వెళ్ళి, బ్లాండిన్ వీపు మీదకి ఎక్కాడు. బ్లాండిన్ చేతిలో బ్యాలెన్సింగ్ పోల్‌తో, నెమ్మదిగా తన స్నేహితుడిని మోయడం ప్రారంభించాడు. జలపాతం మీదుగా వారు దాటుతున్నప్పుడు కొన్ని తాడులు తెగి

పోయినప్పటికీ, వారిద్దరు సురక్షితంగా అవతలి వైపుకు చేరుకున్నారు. ఆవిధంగా చార్లెస్ బ్లాండిన్ తన స్థానాన్ని గొప్ప 'టైట్ రోప్ వాకర్'గా స్థిరపరచుకున్నాడు.

అలాగే, యేసయ్య ఎవరో మనకు అర్థమయితే ఎలాంటి పరిస్థితులలోనైన మన జీవితాలను ఆయన చేతుల్లో పెట్టడానికి ఏమాత్రం సందేహించం. ఎడారి అనుభవాల గుండా వెళ్తునప్పటికీ కూడా ఆయన రెక్కల నీడలో సేద తీరగలం.

### 2. లోతుగా ఎదగాలి

ఏ సంబంధానికైనా కమ్యూనికేషన్ చాలా ప్రాముఖ్యమైనది. అందులో భాగమే క్రీస్తుతో సన్నిహిత సంబంధం కలిగియుండడం కూడా. క్రైస్తవులంగా, దేవునితో మన సంబంధాన్ని పెంచుకోవడానికి మనం ఉద్దేశపూర్వకంగా మార్గాలను వెతకాలి. ఇది ప్రతి వ్యక్తికి భిన్నంగా కనిపించవచ్చు, అయితే క్రీస్తులో ఎదగడానికి మనమందరం చేయగలిగే కొన్ని సాధారణ విషయాలు ఉన్నాయి. అవి...

#### 1. ప్రతిరోజు ప్రార్థనలో దేవునితో మాట్లాడాలి

ప్రార్థనలో మన అవసరాలు, ఆయన చిత్తం చేయాలనే తపనను పంచుకుంటాం. ప్రార్థన విశ్వాసికి ఊపిరి. బలహీనుడైన విశ్వాసి మోకాళ్ళ మీద ఉంటే సాతాను వణికిపోతాడు.

#### 2. ప్రతిరోజు దేవుని వాక్యాన్ని ధ్యానించాలి

ఆయన వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకోవడానికి, మనయెడల ఆయన చిత్తాన్ని, ఉద్దేశాలను దేవుడు తన వాక్యం ద్వారా తెలుసుకోవడానికి దేవుని వాక్యం మన పాదములకు దీపం, త్రోవకు వెలుగై యున్నది. దేవుని వాక్యం ఒక అద్దం లాగా మనలో ఉన్న పాపాల్ని కూడా స్పష్టంగా చూపెడుతుంది. ఆయన వాక్యం మన హృదయాలను పరిశీలన చేస్తుంది. ఆయన వాక్యం బాధలలో నెమ్మది కలిగిస్తుంది, ఆదరిస్తుంది.

ప్రార్థన, దేవుని వాక్యం పక్షికి రెండు రెక్కలాంటివి. ఏవిధంగా పక్షి రెండు రెక్కలతో పైపైకి ఎగురుతుందో, అలాగే ప్రార్థన, దేవుని వాక్యం విశ్వాసి జీవితంలో ఆత్మీయంగా ఎదగడానికి ఎంతో సహాయపడతాయి.

#### 3. సహవాసం

మనలాంటి విశ్వాసం కలిగిన స్టూడెంట్స్, గ్రాడ్యుయేట్స్ తో సహవాసం చేయడం, ఒకరి నొకరు ప్రోత్సాహించు కోవడం ద్వారా క్రీస్తులో ఎదగడానికి ఎంతో సహాయపడుతుంది.

#### 4. అనుక్షణం ఆయనకు విధేయత చూపాలి

విధేయత లేకుండా ఆయనకిష్టమైన శిష్యులంగా మనముండలేము. కొన్నిసార్లు దేవుడు చెప్పింది పరిమిత జ్ఞానం కలిగిన మన మెదడుకు అర్థం కాదు. ఎవరికి వర్షం గురించి తెలియని రోజుల్లో దేవుడు ఓడను కట్టమన్నప్పుడు నోవహు విధేయత చూపాడు. అలాగే, అబ్రహాము తాను ఎక్కడకు వెళ్ళాలో తెలియకపోయినా, కుమారుని బలి ఇవ్వడానికైనా వెనుతీయక దేవుడు చెప్పినట్లు చేసి విధేయత చూపినట్లు మనం కూడా విధేయత చూపాలి.

ఇశ్రాయేలీయులు అయితే వారి అవిధేయత, హృదయ కాఠిన్యతను బట్టి నశించిపోయారు, అరణ్యంలో రాలిపోయారు. ''బలులు అర్పించుటకంటే... ఆజ్ఞను గైకొనుట, ఆయన మాట వినడం ఆయనకిష్టం" (1 సమూ 15:22).

"ఆయనకు సంపూర్ణంగా లోబడిన జీవితాల ద్వారా ఎన్ని గొప్ప కార్యాలు దేవుడు చేస్తాడో ఈ ప్రపంచం ఇంకా చూడాల్సి ఉంది" అంటాడు ఒక దైవ సేవకుడు.

#### 5. విశ్వాసం కలిగి దేవునిపై ఆధారపడాలి

యేసు క్రీస్తు మనలో, మన ద్వారా జీవిస్తున్నాడని విశ్వసించడం వల్ల ఆధ్యాత్మికంగా ఎదగగలం.

దానియేలు, యోసేపుల వలె మన జీవితంలో జరిగే ప్రతి పరిసస్థితుల్లో ఆయనను నమ్మాలి (1 పేతు 5:7).

మనలను అనుదినం నడిపించడానికి ఆత్మ శక్తితో నింపబడునట్లు పరిశుద్ధ దేవుని మీద ఆధారపపడాలి.

#### 6. పరిశుద్ధ జీవితం

పాపాన్ని పాపంగా చూసే కన్నులు కలిగిన దేవుని సేవిస్తున్న మనం పరిశుద్ధంగా జీవించడానికి పిలువబడ్డాం. యోసేపు వలె, తనను ఎవరు గమనించపోయినప్పటికీ దేవుని భయం కలిగి పరిశుద్ధను కాపాడుకోవాలి. ఎందుకంటే, మనం పరిశుద్ధ దేవుని రాయబారులం కాబట్టి మన

జీవితాల ద్వారా, మాటల ద్వారా క్రీస్తు సాక్షిగా జీవించాలి.

### 3. మరింత లోతుగా...

మనం ఉన్న స్థితిలో నుండి దేవునిలో మరింత లోతుగా ఎరగడానికి, ఎదగడానికి మనకు పవిత్రమైన అసంతృప్తి అవసరం. "... నీ మహిమను నాకు చూపించు అని మోషే వలె దేవుని అడగాలి (నిర్గ 33:13, 17-18).

మోషే, దేవుని సన్నిధి తమతో కూడా రావాలని (14వ) దేవుని అడిగినప్పుడు దేవుడు మోషే మాట ఆలకిస్తాడు. కాని మోషే మాత్రం అంతటితో తృప్తి చెందడు. దేవునిని తన మహిమను చూపమని మోషే అడుగుతాడు.

మోషే మండుచున్న పొదలో దేవునితో మాట్లాడాడు, ఐగుప్తులో దేవుడు గొప్ప కార్యాలు చేయడం చూశాడు, ఎర్ర సముద్రాన్ని చీల్చడం చూశాడు, అరణ్యంలో మన్నా, బండ నుండి నీళ్ళు రావడం, కొండ మీద దేవుని మహిమను, 40 రోజులు దేవునితో గడిడి 10 ఆజ్ఞలను పొందాడు. దేవునితో ముఖాముఖిగా మాట్లాడాడు (నిర్గ 33:9-11). అయినా మోషే తృప్తి చెందక, దేవుని మహిమను చూడాలని కోరడం దేవుని లోతుగా తెలుసుకోవాలనే దానికి నిదర్శనం.

### ముగింపు

దేవుని లోతుగా ఎరగడం మరియు ఎదగడం కోసం కృషి అవసరం, కానీ ప్రతిఫలాలు అమూల్యమైనవి. మనం ఆయనతో సమయం గడుపుతున్నప్పుడు, మనం ఆయనను బాగా తెలుసుకుంటాము మరియు ఆయన మాదిరిని ఎలా అనుసరించాలో నేర్చుకుంటాం. ఆయనతో సన్నిహిత సంబంధం వృద్ధి అవుతుంది, ఇది మన జీవితాల్లో ఆయనపై ఎక్కువగా ఆధారపడేలా చేస్తుంది. అదనంగా, మనం దేవుని ఎరుగుతూ, ఆయనలో ఎదిగే కొద్దీ, మనం ఇతరులతో దేవుని గురించి పంచుకోగలుగుతాం మరియు మనం పొందిన అదే ఆశీర్వాదాలు ఇతరులు అనుభవించడంలో వారికి సహాయం చేయగలం. అన్నింటికి మించి దేవుని లోతుగా ఎరగడం మరియు ఎదగడం సంపూర్ణమైన, మరింత అర్థవంతమైన జీవితాలను జీవించడానికి దోహదపడుతుంది.

కాబట్టి, ఆయనను బాగుగా ఎరుగుదాం, ఆయనలో లోతుగా ఎదుగుదాం, ఆయన కొరకు బహుగా ఫలించుదాం.

- యు. జోసఫ్,
డిప్యూటీ జనరల్ మేనేజర్, ఎన్టీపీసీ, నోయిడా, యూపీ.

## విద్యార్థి వెలుగు పాఠకులకు విజ్ఞప్తి

ప్రియమైన విద్యార్థి వెలుగు పాఠకులకు రక్షకుడు, ప్రభువునైన యేసుక్రీస్తు నామములో శుభాకాంక్షలు తెలియజేస్తూ ఈ క్రింది విషయాలు గమనించాలని కోరుతున్నాము.

1. ప్రతి గ్రాడ్యుయేట్, విద్యార్థి, స్టాఫ్ విద్యార్థి వెలుగు మ్యాగజైన్‌ను తప్పనిసరిగా కలిగి ఉండాలని కోరుతున్నాం. అలాగే మీ ఇయు, ఇజియఫ్ సభ్యులకు దీన్ని పరిచయం చేస్తారని, ఈ పరిచర్యను ప్రోత్సహిస్తారని ఆశిస్తున్నాం.
2. అడ్రస్ మారినా, మ్యాగజైన్ రాకపోయినా, నూతన సబ్ స్క్రిప్షన్, రెన్యువల్ కొరకు ఆఫీస్ స్టాఫ్ బ్రదర్ డి. సాయి (79933 97630) ను సంప్రదించగలరు.
3. విద్యార్థి వెలుగు పోస్టల్ అవాంతరాలు లేకుండునట్లు, అందరూ చదివి ఆత్మీయ మేలు పొందేటట్లు భారంగా ప్రార్థించండి, ప్రోత్సహించండి.

**ఫిబ్రవరి నెలలో వచ్చే ప్రార్థనాంశాలకు జనవరి 10వ తారీఖు లోపల ఇ.యు, ఇ.జి.యఫ్‌కు చెందిన ప్రాముఖ్యమైన రెండు స్తుతి మరియు రెండు ప్రార్థనాంశాలను మాత్రమే వివి ప్రేయర్ పాయింట్స్ లింక్ ద్వారా పంపించగలరు. రచనపై ఆసక్తి కలిగిన వారు తమ వ్యాసములు, కథలు, కవితలు** editorvv2018@gmail.com **కు పంపించగలరు.**

- విద్యార్థి వెలుగు ఎడిటోరియల్ బోర్డ్

# ప్రార్థనాంశాలు

## జనవరి 2023

**ప్రార్థన యందు పట్టుదల కలిగియుండుడి - రోమా 12:12**

### స్టేట్ ఆఫీస్ & స్టడీ సెంటర్

స్టేట్ సెక్రటరీ: సహో.దాసరి రాజేష్, ఆఫీస్ అసిస్టెంట్: సహో.యం. గిద్యోను, మేనేజింగ్ ఎడిటర్: సహో.కె. జాన్ భూషణం, ఆఫీస్ అసిస్టెంట్: సహో.డి. సాయి, అకౌంటెంట్ : సహో.కె. శ్రీను, కేర్ టేకర్: సహో.సంజీవులు

### సెంట్రల్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్ : సహో. బి. దేవరాజ్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్ :
హైదరాబాద్ - సహో. సిహెచ్.వి. కృష్ణమాచార్యులు
రంగారెడ్డి - సహో. జి. జోషి
స్టాఫ్ :
హైదరాబాద్- సహో.కె.గాబ్రియేల్ & సహోదరి నీతూ మస్సీ
సహో.కె.రవికుమార్ & సహోదరి అరుణ కుమారి
స్టాఫ్ కో-ఆర్డినేటర్స్ :
విద్యానగర్-సహో.బి.బాలాజీ & సహోదరి శ్రీలత
సూరారం- సహో.కె.రాజమణి
సనత్‌నగర్- సహోదరి ఎన్.సుచిత
స్టాఫ్ :
రంగారెడ్డి- సహో.సి.హెచ్. ప్రభాకర్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్ : వికారాబాద్ - సహో.బి.రామకృష్ణ

**ఏయూ జోన్:** రెగ్యులర్‌గా జరుగుతున్న ఇజియఫ్, జరిగిన పిక్‌నిక్, ఏయూ గర్ల్స్ హార్టికల్చర్, వెటర్నరీ హాస్టల్‌లో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

హాస్టల్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, విద్యార్థుల పరీక్షలు, సిస్టర్ శ్యామలా ఆరోగ్యం, సిస్టర్ మనీషా ఆత్మీయ ఎదుగుదల, చదువులు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో అంగీకరించిన విద్యార్థినీలకు ఫాలోఅప్, వారి పరీక్షల కొరకు ప్రార్థించండి.

**బిహెచ్ఇయల్:** అందరికి దేవుని కాపుదల, జరిగిన డిటి క్యాంపు, రెగ్యులర్‌గా చైన్ ప్రేయర్స్ చేస్తున్న టీమ్స్‌ను బట్టి స్తుతించండి.

పరిచర్యలో దేవుని నడిపింపు, నూతనంగా చేర్చబడిన విద్యార్థుల ఫాలోఅప్, జరగనున్న క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఇబియస్, బిబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, ఉద్యోగంలో సిర్థపడునట్లు, అందరికి మంచి ఆరోగ్యం, కాపుదల, గ్రాడ్యుయేట్స్ బైబిల్ స్టడీస్, డివోషన్స్, డాక్ట్రిన్స్, ప్రాక్టికల్ టాక్స్ చక్కగా తీసుకొనునట్లు, ప్రేయర్ టీమ్స్ చేస్తున్న ప్రేయర్స్, ఫాస్టింగ్, హోల్‌నైట్ ప్రేయర్స్ రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**వనస్థలిపురం:** అందరికి దేవుని కాపుదల, నడిపింపు, లభించిన నూతన విద్యార్థుల కాంటాక్ట్స్, నూతన హాస్టల్స్‌లో బైబిల్ స్టడీస్‌కు ప్రారంభానికి లభించిన కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సిస్టర్ సంగీతమణికి సుఖ ప్రసవం, జరగవలసిన ప్రోగ్రామ్స్, విద్యార్థుల ఫాలోఅప్, విద్యార్థి, విద్యార్థినీలకు బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**మోతినగర్:** జరిగిన పిక్‌నిక్‌ను బట్టి స్తుతించండి.

ఆదర్శ, శ్రీ ప్రజ్ఞ, అలోపతి కళాశాలల్లో జరిగే ప్రీ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, సదుపాయాలు, స్పీకర్స్, ఆత్మల రక్షణ కొరకు ప్రార్థించండి.

**అమీర్ పేట్:** అందరికి దేవుని కాపుదల, ఆరోగ్యం ఇచ్చిన దానిని బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్‌కు ఉద్యోగాలు, వివాహాలు, బైబిల్ స్టడీస్ చక్కగా జరుగునట్లు ప్రార్థించండి.

**సైనిక్‌పురి:** జరిగిన బాలాజీ నగర్ క్రిస్మస్ ప్రోగ్రామ్‌ను బట్టి స్తుతించండి.

బాలాజీ నగర్‌లో జరగనున్న క్రిస్మస్ ఫాలోఅప్, పరిచర్యలో విద్యార్థులు చురుకుగా పాల్గొనునట్లు, వారి చదువులు, ఆత్మీయ ఎదుగుదల కొరకు ప్రార్థించండి.

**ఖైరతాబాద్:** క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు హాజరైన 180 విద్యార్థులు, రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్, మంత్లీ ఉపవాస ప్రార్థనలను బట్టి స్తుతించండి.

బ్రదర్ డానియేల్, సిస్టర్ అనితకు పూర్తి రికవరి, ఇబియస్ పున:ప్రారంభం, క్రిస్మస్ ప్రోగ్రామ్ ఫాలోఅప్, డిటి క్యాంపుకు విద్యార్థుల సిద్ధపాటు, శ్రీకాంత్‌కు ప్రాజెక్ట్ అలాట్ అవునట్లు ప్రార్థించండి.

**కూకట్‌పల్లి:** ప్రభుత్వ జూనియర్, డిగ్రీ కళాశాలలో జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్ బాలక్రిష్ణ మరియు సిస్టర్ మాధవిలకు దేవుడనుగ్రహించిన పాపను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో నూతనంగా అంగీకరించిన విద్యార్థులకు ఫాలోఅప్, ఇబియస్, బిబియస్, యంపిసిలు రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**ఓయూ జోన్:** అఖిలాకు జేఎన్‌టీయూలో యం.టెక్ సీటు వచ్చినందుకు, ప్రణాళిక చేయబడిన 12 క్రిస్మస్ ప్రోగ్రామ్స్, చక్కగా జరిగిన 5 ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

జరగవలసిన 7 క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో దేవుని నడిపింపు, హాజరైన వారి రక్షణ కొరకు ప్రార్థించండి.

**హైటెక్ సిటీ:** జరిగిన సెమీ క్రిస్మస్, రెగ్యులర్‌గా జరుగుతున్న ఇబియస్, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

యంపిసిలు రెగ్యులర్‌గా జరుగునట్లు, విద్యార్థులు చదువులలో రాణించునట్లు, వారి ఆత్మీయ ఎదుగుదల, గ్రాడ్యుయేట్స్ కుటుంబాల ఆరోగ్యం, పిల్లల భద్రత, సింగిల్ గ్రాడ్యుయేట్స్ బ్రదర్స్ నాగయ్య, సురేష్, హరికేశవ, వెంకటేష్, దేవయ్య, ధనకర్ మరియు ప్రదీప్‌ల వివాహాల కొరకు ప్రార్థించండి.

**హైయత్‌నగర్:** దేవుని కాపుదల, జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్, దేవుడు గ్రాడ్యుయేట్స్‌కు మంచి ఆరోగ్యం, ప్రయాణాలల్లో కాపుదల, పిల్లల ఆరోగ్యం ఇచ్చినందుకు, రెగ్యులర్ ఇజియఫ్‌ను బట్టి స్తుతించండి.

గ్రాడ్యుయేట్స్ పరిచర్యకు, ఉద్యోగానికి, కుటుంబానికి తగ్గిన సమయం ఇచ్చునట్లు, పరిచర్యలో చురుకుగా పాల్గొనునట్లు, వారి ఆరోగ్యం, ప్రయాణాలు, పిల్లల చదువులు, రక్షణ, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు కొరకు ప్రార్థించండి.

**ఘట్‌కేశర్:** బ్రదర్ బాలరాజు మరియు సిస్టర్ లతలకు దేవుడనుగ్రహించిన కుమారుని బట్టి, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ద్వారా అనేకమందికి సువార్తను అందించిన దానిని బట్టి స్తుతించండి.

జనవరిలో జరిగే ఇసి, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో అంగీకరించిన వారికి ఫాలోఅప్, ఇబియస్, బిబియస్, యంపిసిలు రెగ్యులర్‌గా జరుగునట్లు ప్రార్థించండి.

**జేఎన్‌టీయూ జోన్:** జేఎన్‌టీయూ, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులకు క్రిస్మస్ ప్రోగ్రామ్స్ జరిగిన దానిని బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌లో అంగీకరించిన విద్యార్థులకు ఫాలోఅప్, రెగ్యులర్‌గా, అర్థవంతంగా బైబిల్ స్టడీస్ జరుగునట్లు ప్రార్థించండి.

## ఈస్ట్ తెలంగాణ

**రీజినల్ కో-ఆర్డినేటర్: సహో.వేణు**
**డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:**
**ఖమ్మం - సహో. రవి**
**వరంగల్ - సహో. రామకృష్ణ**
**స్టాఫ్ :**
**వరంగల్ - సహో.జి.సందీప్ & సహోదరి సుమ సింధూరి**
**స్టాఫ్ ఆన్ ప్రొబేషన్: ఖమ్మం - సహో.పి.నాగేశ్వరరావు**

**భూపాలపల్లి:** హాస్టల్స్‌లో లభించిన నూతన కాంటాక్ట్స్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు లభించిన అనుమతులను బట్టి స్తుతించండి.

హాస్టల్లో ఉన్న విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ చక్కగా జరుగునట్లు, ఇజియఫ్ కుటుంబాలు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్స్ ఆగ్నేస్, సుప్రియ, బ్రదర్స్ యశంత్, జాన్సన్ కొరకు ప్రార్థించండి.

**వరంగల్:** దేవుని కాపుదల, చక్కగా జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఇయు మరియు ఇజియఫ్ రిట్రీట్, కంబైన్డ్ గ్యాదరింగ్, రెగ్యులర్ బిబియస్, కొన్ని ప్రాంతాలల్లో ఇబియస్ ప్రారంభించగలిగినందుకు స్తుతించండి.

జరిగే క్రిస్మస్ ప్రోగ్రామ్స్, కేయూ బి.టెక్ విద్యార్థుల మిడ్ ఎగ్జామ్స్, సిస్టర్ రుఖ్మలా ఆరోగ్యం, వివాహం, ఔట్‌రీచ్ కళాశాలను

గెలుచుటకు నూతన కాంటాక్ట్ లభించునట్లు, మార్గం తెరవబడునట్లు, డిటి క్యాంపు ప్రణాళిక, స్పీకర్స్ కన్ఫార్మ్ అవునట్లు ప్రార్థించండి.

**పాల్వంచ:** విద్యార్థి, విద్యార్థినీలకు కళాశాల హాస్టల్స్‌లో క్రమంగా జరిగే బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్, కేయంహెచ్ గర్ల్స్ హాస్టల్‌లో బైబిల్ స్టడీస్ పున:ప్రారంభించడానికి, ఔట్‌రీచ్ ప్రాంతాలైన కేయస్‌యం గర్ల్స్ హాస్టల్, ఎస్సీ బాయ్స్ హాస్టల్, కేయల్‌ఆర్ బాయ్స్ హాస్టల్స్‌ను గెలుచునట్లు ప్రార్థించండి.

**కొత్తగూడ:** రెగ్యులర్‌గా ఇజియఫ్, బాయ్స్ బైబిల్ స్టడీస్ జరుగుతున్నందుకు, బ్రదర్ జాషువాకు వివాహం నిశ్చయమైనందుకు స్తుతించండి.

విద్యార్థినీల బైబిల్ స్టడీస్ చక్కగా జరుగునట్లు, పరిచర్యలో గ్రాడ్యుయేట్స్ చురుకుగా పాల్గొనునట్లు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ద్వారా అనేకమంది విద్యార్థులు రక్షించబడునట్లు ప్రార్థించండి.

**మహబూబాబాద్:** చక్కగా జరుగుతున్న విద్యార్థుల ఇబియస్, విద్యార్థినీల బిబియస్, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను ప్రణాళిక చేయుటకు దేవుడు చూపిన కృపను బట్టి స్తుతించండి.

విద్యార్థులు శ్రీకాంత్, ప్రవీణ్, పవన్, డానియేల్ కొరకు, 3 కళాశాలలో, 2 హాస్టల్స్‌లో జరిగే క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**మధిర:** యంపిసిలు ప్రారంభమైనందుకు, ఎస్సీ గార్ల్స్ హాస్టల్‌లో కాంటాక్ట్స్‌ను బట్టి స్తుతించండి.

విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, డిటికి హాజరగుటకు, కమిటీ మీటింగ్ ప్రారంభించుటకు, సెమీ క్రిస్మస్ కొరకు ప్రార్థించండి.

## నార్త్ తెలంగాణ

రీజినల్ కో-ఆర్డినేటర్: సహో. పి. ఆనంద్
డిస్ట్రిక్ట్ కో-ఆర్డినేటర్స్:
ఆదిలాబాద్ - సహో. ఆర్.రమేష్ (జాన్ వెస్లీ)
కరీంనగర్ - సహో.డి.రాము
స్టాఫ్ :
కరీంనగర్ - సహో.ఎన్.మోహన్ & సహోదరి స్నేహ లత
ఆదిలాబాద్ - సహో. సి.రఘుపతి
స్టాఫ్ కో-ఆర్డినేటర్స్:
మంచిర్యాల - సహో. కె.కిరణ్ కుమార్
జగిత్యాల - సహోదరి పి.జ్యోతి

**గోదావరిఖని:** రెగ్యులర్ ఇజియఫ్, జేఏన్‌టీయూ (మంథని) లో ప్రతి బుధవారం జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

20న జరిగే విద్యార్థుల క్రిస్మస్, 21న జరిగే జేఎన్‌టీయూ(యం) క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**హుస్నాబాద్:** బాయ్స్ హాస్టల్‌లో క్రిస్మస్ ప్రోగ్రామ్ చక్కగా జరిగినందుకు, రెగ్యులర్‌గా జరుగుతున్న బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

మెగా క్రిస్మస్ సెలబ్రేషన్, క్రిస్మస్ ఫాలోఅప్ కొరకు ప్రార్థించండి.

**కాటారం:** అందరికి దేవుని కాపుదల, ఆరోగ్యం, రెగ్యులర్ మార్నింగ్ ప్రేయర్స్, బిబియస్, క్యాంపస్ ప్రేయర్స్, యంపిసిలను బట్టి స్తుతించండి.

సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ సహానా వివాహం, బ్రదర్స్ ప్రశాంత్, అశోక్‌లకు ఉద్యోగం, జరగనున్న ప్రోగ్రామ్స్, డిటి, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ కొరకు ప్రార్థించండి.

**ఐఐటి బాసర:** బ్రదర్ బాలు, బ్రదర్ యంస్ రాజు (ఇరు కుటుంబాలు) లకు దేవుడనుగ్రహించిన కుమార్తెలను బట్టి స్తుతించండి.

బ్రదర్ యంస్ రాజుకు ఉన్న కొలెస్ట్రాల్, బ్లడ్ క్లాట్స్, లివర్ స్వెలింగ్ తగ్గి మంచి ఆరోగ్యం కలిగియుండునట్లు, బ్రదర్ రామారావుకు కిమో థెరపీ, కేన్సర్ నుండి పూర్తి స్వస్థత కొరకు ప్రార్థించండి.

**కరీంనగర్:** ఎంప్లాయిస్ క్రిస్మస్, ఉమెన్స్, గర్ల్స్ హాస్టల్స్‌లో చక్కగా జరిగినందుకు, అంగీకరించిన వారిని బట్టి, రెగ్యులర్ మార్నింగ్ ప్రేయర్స్‌ను బట్టి స్తుతించండి.

శాతవాహన యూనివర్శిటీ, మెగా స్టూడెంట్ క్రిస్మస్, లోకల్ హాస్టల్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఏర్పాట్లు, స్పీకర్ ప్రిపరేషన్, విద్యార్థుల లభ్యత కొరకు ప్రార్థించండి.

**చెన్నూర్:** జరిగిన రెండు క్రిస్మస్ ప్రోగ్రామ్స్, రెగ్యులర్‌గా జరుగుతున్న బిబియస్, ఇజియఫ్‌లను బట్టి స్తుతించండి.

బ్రదర్స్ మహేష్, వెంకటేష్‌ల భవిషత్తు, వివాహాలు, క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు హాజరైన వారికి ఫాలోఅప్ కలిగియుండుటకు ప్రార్థించండి.

**మంచిర్యాల:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు హాజరైన వారికి ఫాలోఅప్స్, బ్రదర్ మహేష్ కుటుంబానికి, తల్లిదండ్రులకు, సోదరునికి పూర్తి స్వస్థత దేవుడు దయచేయునట్లు ప్రార్థించండి.

**ఆదిలాబాద్:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ రెగ్యులర్‌గా, అర్థవంతంగా జరుగుతున్నందుకు స్తుతించండి.

సిస్టర్ నిషితాకు మంచి ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**నిర్మల్:** జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్స్, విద్యార్థులు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యలో చురుకుగా పాల్గొనుచున్న దానిని బట్టి స్తుతించండి.

క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌కు హాజరైన వారికి ఫాలోఅప్, సినియర్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్ సలోమీ, బ్రదర్ జీవరత్నం కుటుంబాలకు మంచి అరోగ్యం కొరకు ప్రార్థించండి.

## సౌత్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. వెంకన్న
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్: నల్గొండ – సహో. జి.సుందరం
మహబూబ్‌నగర్ – సహో. వెంకటస్వామి
స్టాఫ్ :
మహబూబ్‌నగర్ – సహో. రాజ్ కుమార్
స్టాఫ్ ఆన్ ప్రొబేషన్:
నల్గొండ – సహో.సుధాకర్ & సహోదరి కళ్యాణి

**సూర్యపేట**: రెగ్యులర్ ఇజియఫ్ బైబిల్, నూతనంగా ఇజియఫ్‌కు చేర్చబడిన సింగిల్ గ్రాడ్యుయేట్, బ్రదర్ సదానదం మరియు బ్రదర్ సంజీవరావు కుటుంబాలను బట్టి స్తుతించండి.

విద్యార్థినీల పరిచర్య చక్కగా జరుగునట్లు, బాయ్స్ మధ్య పరిచర్య కలిగియుండునట్లు, బైబిల్ స్టడీస్ కొనసాగించునట్లు, విద్యార్థులు ఆత్మీయంగా ఎదుగునట్లు, విద్యార్థులకు రిట్రీట్ కలిగియుండుటకు, ఇసికి హాజరైన వారి ఆత్మీయ ఎదుగుదల, సెమీ క్రిస్మస్, టౌన్ క్రిస్మస్‌ల కొరకు ప్రార్థించండి.

**హుజూర్‌నగర్**: దేవుని కాపుదల, గత సంవత్సరం పరిచర్యలో దేవుని కృప, నడిపింపు మరియు నూతన సం॥లోకి ప్రవేశ పెట్టిన దానిని బట్టి దేవుని స్తుతించండి.

2023లో జరిగే పరిచర్య, రెగ్యులర్‌గా, అర్థవంతంగా ఇబియస్, బిబియస్, ప్రేయర్ వాక్స్, యంపిసిలు జరుగునట్లు, నూతన విద్యార్థుల కోసం, సింగిల్ గ్రాడ్యుయేట్ సిస్టర్ పావని వివాహం, జూనియర్ విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, పరిచర్యను అర్థం చేసుకొనునట్లు, అందరికి దేవుని కాపుదల, ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

**హాలియా:** జరుగుతున్న పరిచర్యను బట్టి, ఇసికి హాజరైన విద్యార్థుల రక్షణను బట్టి స్తుతించండి.

ఇసికి హాజరైన విద్యార్థుల ఆత్మీయ ఎదుగుదల, సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్ కొరకు ప్రార్థించండి.

**నల్గొండ:** చక్కగా జరిగిన యంజీయూ క్రిస్మస్, విద్యార్థినీల క్రిస్మస్‌లను బట్టి స్తుతించండి.

యంజీయూలో విద్యార్థినీల పరిచర్య, సినియర్ స్టూడెంట్స్ ఆత్మీయ ఎదుగుదల, చదువుల కొరకు ప్రార్థించండి.

**భువనగిరి:** అందరికి దేవుని కాపుదలను బట్టి స్తుతించండి.

సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బిబియస్, ఇబియస్, యంపిసిలు అర్థవంతంగా జరుగునట్లు, విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, లోకల్ స్టూడెంట్ కాంటాక్ట్స్, ఔట్‌గాన్ విద్యార్థుల చదువులు, ఆత్మీయ ఎదుగుదల, సింగిల్ గ్రాడ్యుయేట్స్ భవిష్యత్తు, వివాహాలు, గ్రాడ్యుయేట్స్ పరిచర్యకు, ఉద్యోగమునకు తగిన సమయం ఇచ్చునట్లు, కుటుంబాల ఆర్థిక అవసరాలు తీర్చబడునట్లు, పిల్లల చదువులు, ఆత్మీయ జీవితం ఎదుగుదల, వార్షిక ప్రణాళిక నేరవేర్పు, సిస్టర్స్ కృప, నర్మదా, గ్రేస్, శివమ్మ గార్ల ఆరోగ్యం కొరకు ప్రార్థించండి.

## వెస్ట్ తెలంగాణ

రీజినల్ కో–ఆర్డినేటర్: సహో. ఆర్. వినయ్ కుమార్
డిస్ట్రిక్ట్ కో–ఆర్డినేటర్స్:
నిజామాబాద్ – సహో. బి. విజయ్ కుమార్
మెదక్ – సహో. ఇమ్మాన్యుయేల్
స్టాఫ్ :
సంగారెడ్డి – సహో.యన్.శ్రీనివాస్ & సహోదరి ఉషా
కామారెడ్డి–సహో.సి.సిహెచ్.నాగరాజ్ & సహోదరి శాంతి
స్టాఫ్ కో–ఆర్డినేటర్: సిద్ధిపేట – సహో. పి.శివ కుమార్

**జహీరాబాద్:** గత సం॥ పరిచర్యలో దేవుని కృప, క్రిస్మస్ ప్రోగ్రామ్స్ ప్రణాళికలో దేవుని నడిపింపు, బాయ్స్ బిబియస్ రెగ్యులర్‌గా జరుగుతున్నందుకు,

పరిచర్యలో విద్యార్థుల చొరవను బట్టి, ఇసికి హాజరైన విద్యార్థులను బట్టి స్తుతించండి.

డిటి క్యాంపుకు హాజరయ్యే విద్యార్థులు, ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థినీల పరిచర్య ప్రారంభం, జనవరిలో జరిగే మిషన్స్ రిట్రీట్, డిప్లొమో విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు, ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు డిటి క్యాంపు కలిగియుండుటకు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ ఆత్మీయ ఎదుగుదల, బైబిల్ స్టడీస్ తీసుకొనునట్లు, స్థానికంగా అన్ని కళాశాలను గెలుచునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ వివాహాలు మరియు భవిష్యత్తు కొరకు ప్రార్థించండి.

**పఠాన్‌చెరువు:** ఇంతవరకు దేవుని కాపుదల, బ్రదర్ గాగయ్య కుటుంబానికి వీసా లభించినందుకు, ఆర్‌సి పురంలో జరిగిన సెమీ క్రిస్మస్ ప్రోగ్రామ్‌ను బట్టి స్తుతించండి.

పఠాన్‌చెరువు, ఇస్నాపూర్, బీరంగూడ, హత్నూరా, ట్రైబల్ కళాశాల, ఎల్లెంకి కళాశాలలో జరిగే క్రిస్మస్ ప్రోగ్రామ్స్, బ్రదర్ సతీష్ తర్వగా కోలుకొనునట్లు, సింగిల్ గ్రాడ్యుయేట్స్ సిస్టర్స్ సుమతి, శిల్ప, బ్రదర్స్ జనార్ధన్, రాజు, లక్ష్మణ్, రవిల వివాహాలు, సిస్టర్ మానస ఉద్యోగం, బ్రదర్ లక్ష్మణ్ రాయవలసిన ఎస్‌బిఐ పి.ఒ ఎగ్జామ్ కొరకు ప్రార్థించండి.

**మేడ్చల్:** చక్కగా జరిగిన క్రిస్మస్ ప్రోగ్రామ్, దేవుని కాపుదల, అర్థవంతమైన ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్‌ను బట్టి స్తుతించండి.

యంపిసిలు, మెంటరింగ్‌లు చక్కగా జరుగునట్లు, విద్యార్థులు బైబిల్ స్టడీస్ తీసుకొనేటట్లు ప్రార్థించండి.

**సంగారెడ్డి:** జరిగిన 6 బాయ్స్, గర్ల్స్ క్రిస్మస్ ప్రోగ్రామ్స్‌ను బట్టి స్తుతించండి.

ఇయు, ఇజియఫ్ బైబిల్ స్టడీస్ అర్థవంతంగా జరుగునట్లు, సిస్టర్ వినోద పిహెచ్‌డి వర్క్ సబ్మిషన్, బ్రదర్ నగేష్, సిస్టర్ అశోక పద్మల ఇంటి నిర్మాణం పూర్తవుటకు, సిస్టర్స్ హేమ, బ్లేసీల గ్రూప్ 1 పరీక్ష ఫలితాలు, సిస్టర్ ప్రమీల విరేశం సుఖ ప్రసవం, స్టాఫ్ శ్రీనివాస్, సిస్టర్ ఉషాల కుటుంబం, కుమార్తె టెస్సీ కొరకు ప్రార్థించండి.

## UNIP CELL PRAISING AND PRAYER POINTS

### Prayer Points

1. To form a core group consisting of Urban, Neighbors, International and Premier institutes.
2. To conduct fellowship programmes for young single graduates, which is the need of the hour.
3. To conduct a combo camp for Bowenpally students, Teen's Bible Study, and last E-Camp delegates as soon as possible in the second week of January 23.
4. Resource/In charge persons are needed to conduct bible studies in engineering colleges.
5. UNIP cell staff: Mr. Sandeep and Mr. Raj Kumar

### URBAN

#### Prayer points

1. To conduct Tarnaka bible studies regularly and to start another EBS.
2. Teens' weekly bible studies need to be effective and meaningful.
3. Senior students and graduates may accept the students as they are.

### Premier Institutes

#### Praising points

1. Christmas programmes were conducted at ICFAI, IIT, and NIPER.

#### Prayer points

1. Bible studies may be conducted for students at the premier institutes.
2. Good ministry may be seen exclusively at IIT Hyderabad, BITS, and EFLU.
3. Groups of like-minded individuals may be formed. Pray for institutions on a weekly basis in each division where we have premier institutes.
4. To get contacts at NMIMS (Narsee Monjee Institute of Management Studies) and to start Bible studies at Jadcharla, Mahabubnagar.

## International Students

1. A Christmas programme was conducted for international students on December 11, 2022.
2. A thorough follow-up for the Liberian contact student is required, and also pray that a fellowship group may be started for the foreign students at Warangal.
3. A core group is to be formed for international students.
4. Groups of like-minded people may be formed. On a weekly basis, pray for institutions in each division where we have premier institutes.

## Neighbours

### Praising Point

1. For the Christmas programme conducted for MANUU students, where 24 members heard the gospel, and the budget was met as well.

### Prayer Points

1. God's protection and to see great work among neighbors this year.
2. To conduct regular monthly prayer meetings.
3. To arrange a state-level physical meeting for those who are thinking about Neighbors.
4. To equip ourselves to encounter Neighbors.
5. To have a state-level FNC committee.
6. To merge the Neighbors Ministry with the regular EU Ministry.
7. To plan for strategic ministry among Neighbors.
8. Active involvement of Muslim background believers (MBBs) among Neighbors.
9. To work with people who share the same heart for the Neighbors ministry.
10. To have prayer walks in Neighbors populated colleges and areas.

## Maulana Azad National Urdu University (MANUU)

### Prayer points

1. To start EBS in MANUU.
2. Ms. Soumya and Mr. Gopi's salvation, and that God may give them an interest in attending EBS.
3. God may open doors for evangelism and save Mr. Pradeep's friend, who asked for scripture to read.
4. God may give wisdom to Mr. Pradeep to raise the testimony of Jesus Christ by using every opportunity.
5. Mr. Benjamin may choose the right career in God's will.

## ADOPTED STATES

### Bihar

### Praising Points

1. 23 Christmas programmes were held in the state, and around 800 students heard the gospel.
2. Mr. Asir's trip to the focus cities of Bihar has been a blessing.

### Prayer Points

1. To conduct follow-up programmes for delegates who attended Christmas programs.
2. The Executive Committee, regional committees, and other committees may function effectively.
3. The monthly financial requirement of Rs. 2.4 lakh may be met.
4. There is a need for missionary students and tent makers in the focus cities.
5. A second line of leadership may be developed.
6. The staff team may be effective.

### Jharkhand

### State Committee members

- President: Mr. Prasoon Murmu
- Secretary: Mr. Shankar K
- Treasurer: Mr. Jaiwant Purty

**Staff team**

- Mr. Julius & Mrs. Manju Panna
- Mr. John Tirkey & Mrs. Pricilla
- Mr. Robin Singh
- Mr. Ramesh. M

The staff team may be good servant leaders and counsellors for the students. Graduate in charges Mr. Timothy Murmu and Mr. James Tiru may work effectively.

## Daltonganj-Garhwa

### Praising Points

1. The Shahpurcell group, which is now BBS Cell, has 7 regular attendees.
2. Five students regularly attend Redma EBS Cell.
3. Daltonganj EGF could meet twice a month.
4. Around 40 new students and 6 graduates attended the evangelistic pre-Christmas programme in Daltonganj. Got 10 medical college students' contacts.
5. Got 4 Pastor's contacts in Garhwa and could tell them about UESI ministry. They are willing to invite us to introduce UESI in their churches.
6. Organised an evangelistic pre Christmas programme in Garhwa with the help of CNI church believers. Around 30 students & 25 graduates attended.

### Prayer Points

1. Proper follow up of evangelistic programmes conducted in Daltonganj
2. To form the Daltonganj EU Committee. God may guide to select the right committee members and senior advisor.
3. To conduct a fellowship picnic in January 2023 at Daltonganj.
4. May God help us to start an EBS Bible study cell in Ms. Anisha Tirkey's house at Garhwa.

## Ranchi ICEU

### Praising Point

1.Organized Christmas programmes successfully

### Prayer Point

1. All the Bible study cells (RIMS, Harmu, NIFFT, and Bahubazar) and the EGF Bible Study cell may be effective and regular.

## Dhanbad

### Praising Point

1. Successfully organised the pre-Christmas program.

### Prayer Points

1. All Bible study cells (ISM, PMCH, and BITSINDRI) and EGF cells can be effective, consistent, and grow in Christ.
2. Staff or a coordinator is required for the DHANBAD city.

## Jamshedpur

### Prayer Points

1. The Jamshedpur ICEU Committee may work effectively.
2. God's help and guidance in planning upcoming events.
3. All the young graduates and students who are attending exams may prepare well.
4. Graduates may actively involve themselves in the ministry.

## Dumka

### Praising Points

1. God is enabling us to have Bible study every week.
2. For conducting the annual conference evaluation program.
3. God helped us conduct the testimony retreat program.
4. God helped conduct the EGF committee members' orientation.
5. God enabled us to visit S.P. Mahila College in Dumka.

### Prayer Points

1. All committee members of DUMKA EU and EGF may work effectively.
2. EGF committee members: President: Ms. Rose Tudu; Secretary: Ms. Shweta Minz; Prayer Secretary: Ms. Sunita; Treasurers: Mr. Deoraj and Mr. Ashish.

ప్రియమైన **యుఇయస్ఐ-టియస్** కుటుంబ సభ్యులకు ప్రభుక్రీస్తు నామంలో శుభములు.

“మీ హృదయమును కలవరపడనియ్యకుడి; దేవుని యందు విశ్వాసముంచుచున్నారు నాయందును విశ్వాస ముంచుడి” (యోహాను 14:1).

2022 సంవత్సరంలో ప్రపంచం కొన్ని సవాళ్లు ఎదుర్కోవలసి వస్తుందని యునైటెడ్ నేషన్స్ తెలియచేసింది. వాటిలో ముఖ్యమైనవి కోవిడ్, పేదరికం, వాతావరణం మరియు హింస. ప్రతి సంవత్సరం కొన్ని కొత్త సవాళ్ళను ప్రపంచానికి పరిచయం చేస్తుంది. 657 మిలియన్ ప్రజలు కోవిడ్ బారినపడ్డారు, 6.6 మిలియన్ ప్రజలు మరణించారు. 250 మిలియన్ ప్రజలు కటిక పేదరికంలో ఉన్నట్లు అంచనా. ప్రపంచ వ్యాప్తంగా 30 శాతం స్త్రీలు ఎదో ఒక రకమైన హింసకు గురవుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకటించింది. ఇలాంటి సవాళ్ళను మనం ఎదుర్కొంటూ, ఈ సవాళ్ళను ఎదుర్కొంటున్న విద్యార్థి లోకానికి మనం సమాధానం ప్రకటించాల్సిన అవసరముంది. ఈ సవాళ్లు మనలను కలవర పెట్టకూడదు. క్రీస్తునందు విశ్వాసం కలవరానికి సమాధానం. “దేనిని గూర్చియు చింతపడకుడి గాని ప్రతి విషయంలోను ప్రార్థన విజ్ఞాపనములచేత కృతజ్ఞతాపూర్వకంగా మీ విన్నపములు దేవునికి తెలియజేయుడి. అప్పుడు సమస్త జ్ఞానమునకు మించిన దేవుని సమాధానం యేసుక్రీస్తు వలన మీ హృదయములకును మీ తలంపులకును కావలియుండును” (ఫిలిప్పీ 4:6,7).

దేవుడు ఈ నూతన సంవత్సరంలో ఆయన యందు విశ్వాసంలో మనలను బలపరచును గాక. మీ అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు. దేవుడు మనలను మెండుగా దీవించును గాక.

**ప్రశ్న:** మా ఇజియఫ్‌లో స్టాఫ్ సపోర్ట్/జనరల్ సపోర్ట్ కొరకు వచ్చిన మిగులు ధనము ఉంది, దానిని ఇజియఫ్ ప్రాపర్టీ కొనడానికి వాడవచ్చా ?

**జవాబు:** వాడరాదు. ఏ అవసరానికి వచ్చిన ధనమును అదే అవసరానికి వాడవలెను. ఇజియఫ్‌కు ప్రాపర్టీ కొనడం ప్రత్యేక అవసరంగా భావించి ఆ అవసరం కొరకు మనం ప్రార్థించమని సభ్యులను కోరవచ్చును. అలా వచ్చిన ధనమును ఇజియఫ్ ప్రాపర్టీ కొనడానికి వాడవచ్చును.

**స్తుతించండి**

1. స్టాఫ్‌కు సకాలంలో 100% జీతములు ఇవ్వగలిన దానిని బట్టి
2. డిసెంబర్ మాసంలో స్టాఫ్‌కు క్రిస్మస్ కానుక ఇవ్వగలిగిన దానిని బట్టి
3. నేషనల్ స్టాఫ్ కాన్ఫరెన్స్ జరిగిన దానిని బట్టి
4. నేషనల్ స్టాఫ్ కాన్ఫరెన్స్‌కు తెలంగాణ రాష్ట్రం నుండి రూ.50,000/- ఇవ్వగలిగిన దానిని బట్టి

ఇట్లు
క్రీస్తులో మీ సహోదరుడు
సురేష్ అర్గా

**ప్రార్థించండి**

1. స్టడీ సెంటర్‌లో ఇంటర్నల్ రోడ్స్ మరియు మిగిలిన పనులు పూర్తి చేయడానికి
2. పెరిగిన మన రాష్ట్ర బడ్జెట్‌కు (రూ.9.7 లక్షలు) అనుగుణంగా ఇజియఫ్స్ అన్నీ తమ కాంట్రిబ్యూషన్స్ పెంచులాగున
3. స్టడీ సెంటర్ డైనింగ్ హాల్ వెనుక జరుగుతున్న ఫ్లోరింగ్ పనుల కొరకు

| UESI - TS MONTHLY REQUIREMENT - Rs. 9.7 Lacs. | | | |
|---|---|---|---|
| Dec-22 | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| General Contribution | 6,76,272.00 | Field Staff Salary | 3,72,983.00 |
| Staff Support | 27,000.00 | Field Staff Reimbursement (HRA,MA,TA) | 1,08,033.00 |
| | | Office Staff Salaries | 71,097.00 |
| | | Office Staff Reimbursement (HRA,MA,TA) | 39,556.00 |
| | | UESI | 25,000.00 |
| | | NEGF | 3,000.00 |
| | | Bihar State Support | 16,000.00 |
| | | Jharkhand State Support | 8,000.00 |
| | | Gratuity Fund | 18,077.00 |
| | | Subsidy to VV | 10,000.00 |
| | | Repairs & Maintenance | 8,290.72 |
| | | Staff Welfare | 23,235.28 |
| **Total** | **7,03,272.00** | **Total** | **7,03,272.00** |
| **OTHER FUNDS** | | | |
| **RECEIPTS** | **Rs.** | **PAYMENTS** | **Rs.** |
| UESI (Support from EGF's) | 1,89,000.00 | UESI | 1,89,000.00 |



# Just One Request ...

Dear Master for this coming year
Just one request I bring:
I do not pray for happiness,
Or any earthly thing-
I do not ask to understand
The way Thou leadest me,
But this I ask: Teach me to do
The thing that pleaseth Thee.
I want to know Thy guiding voice,
To walk with Thee each day.
Dear Master make me swift to hear
And ready to obey.
And thus the year I now begin
A happy year will be-
If I am seeking just to do
The thing that pleaseth Thee.

- Anonymous

Edited Printed and Published by Mr. Dasari Rajesh for UESI-TS Publication Trust,
H. No: 6 - 68/36, Jangampet Village, Jinnaram Mandal, Sangareddy District, Pin-502319
Printed at SRI RR Offset printers, Azamabad, Hyderabad.

(For Private Circulation)